సమావేశము – V
వాల్యూము – I
నెం. 1

వెల : రూ. 11.00
30 ఆగస్టు, 2016
మంగళవారం,
(శక. సం. 1938
భాద్రపదం – 8)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


పేజి నెం.

I. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు : ... 01

i) "2016, తెలంగాణ పన్ను విధించు శాసనముల (స్పష్టీకరణ మరియు ముందస్తు రూలింగు లకై రాష్ట్ర స్థాయి ప్రాధికారమును ఏర్పాటు చేయుటకై వీలు కల్పించు) (సవరణ)" (2016 సం. తెలంగాణ అధ్యాదేశము నం. 2) అధ్యాదేశం ప్రతిని, భారత రాజ్యాంగంలోని పరిచ్ఛేదము 213(2) క్రింద ఉంచడమైనది.

ii) "2016 తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థల ధర్మాదాయముల (సవరణ)" (2016 సం. తెలంగాణ అధ్యాదేశము నం.3) అధ్యాదేశం ప్రతిని, భారత రాజ్యాంగంలోని పరిచ్ఛేదం 213(2) ఉంచడమైనది.

iii) "2016, సైబరాబాదు (మహానగర ప్రాంత) పోలీసు (సవరణ)" (2016 సం. తెలంగాణ అధ్యాదేశము నం. 4) అధ్యాదేశం ప్రతిని, భారత రాజ్యాంగంలోని పరిచ్ఛేదం 213(2) క్రింద ఉంచడమైనది.

iv) తెలంగాణ శాసన పరిషత్తు కార్యవిధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 329(1) క్రింద ఉంచబడినవి.

ఎ) లోక్‌సభ సెక్రెటరీ జనరల్ నుండి అందిన 2016, ఆగష్టు, 11వ తేదీగల, లేఖ నం. 1/6(15)/ 2014 ఎల్ –1.

మరియు

బి) 2014 రాజ్యాంగపు (నూట ఇరవై రెండవ సవరణ) బిల్లు, (2014 సం. పు.బిల్లు నం. 192) 19.12.2014వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన విధంగా.

మరియు


(తరువాయి మూడవ టైటిల్ పేజిలో)

పేజి నెం.


సి) 2016 రాజ్యాంగపు (నూట ఇరవై రెండవ సవరణ) బిల్లు, (2014 సం.పు బిల్లు నం. 192–ఎఫ్) పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించిన విధంగా.

II. **ప్రభుత్వ తీర్మానం:** ... 01

"పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన విధంగా, 2014, రాజ్యాంగపు (నూట ఇరవై రెండవ సవరణ) బిల్లు, ద్వారా భారత రాజ్యాంగానికి చేయాలని ప్రతిపాదించిన 368వ పరిచ్ఛేదపు (2)వ ఖండానికి గల మినహాయింపు నిబంధనలోని (బి) మరియు (సి) ఖండాల పరిధిలోకి వస్తున్న సవరణలకు సభ ఆమోదం తెలపడం జరిగింది.

III. సభా కార్యక్రమం : ... 13

ప్రకటన

IV. ప్రభుత్వ బిల్లులు : ... 13

i. ఎల్.ఏ.బిల్లు నెం. 10(2016) (ఆమోదించబడినది)
ii. ఎల్.ఏ.బిల్లు నెం. 11(2016) (ఆమోదించబడినది)
iii. ఎల్.ఏ.బిల్లు నెం. 12(2016) (ఆమోదించబడినది)


***

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఐదవ సమావేశపు – మొదటి రోజు)

## మంగళవారము, ఆగస్టు 30, 2016

**(సభ ఉ. గం. 11.00 లకు జాతీయ గీతాలాపనతో ప్రారంభమైనది**
**గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

MR. CHAIRMAN: Item No.I - All the papers are deemed to have been laid on the Table:

**PAPERS LAID ON THE TABLE**

1. A copy of the Telangana Taxing Statues (Providing for Constitution of State Level Authority for Clarification and Advance Rulings) (Amendment) Ordinance, 2016 (Telangana Ordinance No.2 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

2. A copy of the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2016 (Telangana Ordinance No.3 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

3. A copy of the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Ordinance, 2016 (Telangana Ordinance No.4 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

4. A copy in each of the following as required under Rule 329 (1) of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council:

(i) Letter No.1/6(15)/2014-L/1, dated 11th August, 2016 from the Secretary-General, Lok Sabha.

and

(ii) The Constitution (One Hundred and Twenty-Second Amendment) Bill, 2014 (Bill No. 192 of 2014) as introduced in the Lok Sabha on 19.12.2014.

and

(iii) The Constitution (One Hundred and Twenty-Second Amendment) Bill, 2016 (Bill No. 192-F of 2014) as passed by both the Houses of Parliament.

MR. CHAIRMAN: Item No.II

11.00 ఉ.

**GOVERNMENT RESOLUTION**

I am in receipt of one Government resolution given notice of by Sri Kadiyam Srihari, Deputy Chief Minister (Education). It is deemed to have been moved.

SRI KADIYAM SRIHARI, DEPUTY CHIEF MINISTER (EDUCATION): Chairman Sir, I beg to move:

"This House ratifies the amendment to the Constitution of India falling with in the purview of clauses (b) and (c) of the proviso to clause (2) of Article 368, proposed to be made by the Constitution (One Hundred and Twenty-second Amendment) Bill, 2014, as passed by both the Houses of Parliament."

(PAUSE)

MR. CHAIRMAN: Resolution moved.

(Then the Resolution was mooted for discussion)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్(శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, బిల్లు పాస్ కావడానికి మేము సహకరిస్తాము. కాని అంతకంటే ముందు.....

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశిస్తూ) మీకు సమయం వస్తుంది. అప్పుడు మీ అభిప్రాయాలు వివరంగా చెప్పండి. ముందు బిల్ పాస్ కానివ్వండి.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్, శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, శ్రీ ఎం. రంగారెడ్డి, శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శ్రీ కె.దామోదర్ రెడ్డి మరియు శ్రీమతి ఆకుల లలిత పోడియం వద్దకు దూసుకువచ్చి, నినాదాలు చేస్తూ, నిరసనలు తెలిపారు. వారు ప్రదర్శించిన ప్లకార్డులలో "కరవు నివారణ చర్యలు చేపట్టాలి, రైతుల రుణ మాఫీని ఏకమొత్తంగా చేయాలి, ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేయాలి" వంటి నినాదాలు ఉన్నాయి.)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ప్రభుత్వం ముందుగా కరవు నివారణ చర్యల గురించి ఒక స్పష్టమైన ప్రకటన చేయువలసిందిగా మేము కోరుతున్నాము. అన్నదాతలు కష్టాలలో ఉన్నారు. వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం మనందరి ప్రాధాన్యత రైతులే. ఇది చాలా ముఖ్యమైన అంశం. రైతులు దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

శ్రీ కడియం శ్రీహరి: కాంగ్రెస్ సభ్యులకు నేను మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు బిఏసి సమావేశం జరగబోతున్నది. అందులో ఏ ఏ అంశాలు చర్చించాలో అప్పుడు మీ అభిప్రాయాలు తెలుపండి. కాబట్టి సహకరించవలసిందిగా కోరుతున్నాను. ఈ విధంగా సభను అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: అన్ని విషయాలు ఈ రోజు జరగబోయే బిఏసిలో మాట్లాడుకుందాము. దయచేసి కూర్చోవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

(ఈ దశలో మరల సభ్యులు "కరవు నివారణ చర్యలు చేపట్టాలి, రైతులకు ఋణమాఫీ తక్షణమే చేసి, వారిని ఆదుకోవాలి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేఖ వైఖరి నశించాలి" అంటూ నినాదాలు చేశారు.)

మిస్టర్ ఛైర్మన్: దయచేసి కూర్చోండి. మనకు ఉన్న రాజ్యాంగ బాధ్యతను హుందాగా నిర్వర్తించుకుందాం. మీరు చెప్పదలచుకున్న అంశాల గురించి బిఏసిలో మాట్లాడవలసిందిగా మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, రైతులు పంటలు ఎండిపోయి, దిక్కుతోచకుండా ఉన్నారు. తక్షణమే కరవు నివారణ చర్యలను చేపట్టండి. సభకు మేము బరాబర్‌గా సహకరిస్తాము.

శ్రీ కడియం శ్రీహరి: సభను జరగనివ్వకుండా ఇలా అడ్డుకోవడం పద్ధతి కాదు. షబ్బీర్ ఆలీ గారు మీరు మీ సభ్యులకు చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: నిరసన తెలపడానికి మీకు ఇప్పటివరకు అవకాశం ఇచ్చాము. దయచేసి కూర్చోండి.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, అన్నం పెట్టే రైతు ఇబ్బందుల్లో ఉన్నాడు. రైతులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేయవలసిందిగా మేము కోరుతున్నాము. కరవును ఎదుర్కొనే విషయంలో ప్రభుత్వం పొంతనలేని మాటలు చెబుతున్నది.

మిస్టర్ ఛైర్మన్: ఎల్ఓపిగారు దయచేసి సహకరించవలసిందిగా కోరుతున్నాను. బిఏసిలో అన్ని విషయాలను చర్చిద్దామని మరొకసారి మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, వారు ఎన్నో దశాబ్దాలపాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించారు. రైతుల పట్ల వారికి ప్రేమ లేదు. కేవలం మొసలి కన్నీరు కారుస్తున్నారు. నేడు మా ప్రభుత్వం కెసిఆర్‌గారి నాయకత్వంలో రైతుల సంక్షేమం కొరకు అనేక చర్యలు తీసుకుంటూ ముందుకు పోతున్నది.

(అంతరాయం)

ఈ సభలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు చాలా అనుభవజ్ఞులు. ఈ రోజు జరగబోయే బిఏసి సమావేశంలో వారు చెప్పదలచుకున్న అంశాల గురించి మాట్లాడవచ్చు. కాబట్టి మొదట బిల్లు ఆమోదం పొందనివ్వండి. ఇలా సమయం వృధా చేయడం మంచిది కాదు.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, మేము రైతుల గురించి మాట్లాడుతున్నాము. సమయం వృధా చేస్తున్నామనడం కరెక్ట్‌కాదు.

SRI KADIYAM SRIHARI: Chairman Sir, this Bill seeks to amend the Constitution of India to facilitate the introduction of Goods & Sales Tax in the Country. The proposed amendment will confer powers both to the Parliament and the State Legislatures concurrently to make the laws for levying the Goods & Services Tax. The Constitution provides for the division of taxation powers between the Central and the State Governments. The Central Government has powers to levy the Excise Duty on the manufacturing Goods and Services Tax on the supply of service. The State Governments have the powers to levy sales tax or VAT on the sale of goods. In addition, the Central Sales Tax is levied on the retail sale, sale of goods by the Central Government which is collected and retained by the exporting States. Further, many States levy a number of other indirect taxes. The multiplicity of taxes have resulted in lack of uniformity of taxes and cascading of taxes. In spite of several reforms done over the past decades, India's indirect tax structure remains highly complex with plethora of taxes, multiple rate structures and exemptions 300 for Central Excise and 90 for State Value Added Tax. The GST would subsume a host of indirect taxes and levies at the Central and State level and replace them with value added Central GST and State GST which would be levied concurrently on Goods & Services.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మా నాయకుడికి దయచేసి మైకు ఇవ్వండి. రైతుల ఇబ్బందుల కంటే ముఖ్యమైన అంశం మరొకటి లేదు. అన్నదాతల గోడుని పట్టించుకోవలసిందిగా మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము. మాకు నిరసన తెలిపే అవకాశం లేదా?

(At that juncture, the Members of Indian National Congress staged walk-out in protest of the Resolution)

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, పార్లమెంటు ఉభయ సభలు ఈ బిల్లుకు ఆమోదం తెలుపడం జరిగింది. ఆ తరువాత అనేక రాష్ట్రాలు కూడా ఈ బిల్లుకు తీర్మానం ద్వారా తమ ఆమోదం తెలుపడం జరిగింది. 122వ రాజ్యాంగ సవరణ చేస్తూ రూపొందించబడిన ఈ వస్తు, సేవల పన్నుల బిల్లుకు ఇప్పటివరకు అస్సాం, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్, గోవా, గుజరాత్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, నాగాలాండ్, మహారాష్ట్ర మరియు హర్యానా వంటి పదకొండు రాష్ట్రాలు తమ ఆమోదాన్ని తెలపడం జరిగింది. అదే విధంగా ఈ రోజు ఈ బిల్లు మన శాసన మండలి ఆమోదం కొరకు వచ్చింది. దీనిని ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధానంగా ఈ బిల్లు ఆమోదం పొందిన తరువాత రాష్ట్రాలకు వచ్చే రాబడి విషయంలో కొంత నష్టం జరుగుతుందనే అభిప్రాయం ఉన్నది. దానిని దృష్టిలో పెట్టుకునే ఈ బిల్లులో ఒక సెక్షన్‌ను చేర్చడం జరిగింది.

Compensation to States: Section 19 of the Bill provides for mandatory compensation to the State for loss of revenue arising on account of implementation of Goods & Services Tax for a period of five years based on the modalities worked out by the Goods and Services Tax Council. అందువల్ల మనకు కేంద్ర ప్రభుత్వం నుండి కంపెన్సేషన్ వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం ఉండాలని ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. One Nation, one tax. I hope that the introduction of GST Bill will usher an era of rapid economic growth of the State and Country and provide resources required for the development of the State. I request the Hon'ble Members to cooperate in passing the above Resolution for ratification of the Constitution 122nd Amendment Bill 2014, unanimously.

11.20 ఉ. | Sri. Syed Altaf Hyder Razvi (Assembly Constituency)

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): شکریہ چیرمین صاحب! محترم ڈپٹی سی ایم، جناب کڈیم سری ہری صاحب نے جی ایس ٹی بل کو تلنگانہ میں ratify کرنے کے لئے جو resolution move کیا ہے، میں اس تعلق سے منسٹر صاحب سے چند چیزوں کے بارے میں clarification چاہ رہا ہوں۔ اس کو پچھلے سیشن میں مرکزی حکومت نے پاس کیا تھا، اس میں clarity ہمیں اس لئے ضروری ہے کہ آج یہ ایوان اس بل کو adopt کرنے جا رہا ہے اور اس بل کے ذریعہ جو State taxes ہیں، کتنے State taxes اس میں سے waive off ہوں گے یا پھر جی ایس ٹی میں شامل کئے جائیں گے، اس سے State کے خزانے پر کیا بوجھ پڑے گا، ریاست کو کیا فائدہ ہوگا، اور پھر ساتھ میں تلنگانہ کی عوام کو، یہاں کے لوگوں کو اس بل کے آنے سے taxation میں کیا کوئی کمی ہوگی یا پھر مزید اور burden ہوگا؟ یہ میں اس لئے جاننا چاہتا ہوں کہ یہ بل چونکہ پارلیمنٹ میں آیا، پارلیمنٹ میں discussions ہوئے، یہاں پر ہم اس کو صرف adopt کر رہے ہیں، تو ہم کو اس کی تفصیلات چاہئیں کہ اس کو تلنگانہ

میں adopt کرنے کے بعد صورت حال کیا ہوگی، اور پھر جو various funds and schemes ہوتے ہیں، ان کے تحت ہماری ریاست کو اس میں سے مرکزی حکومت سے کتنا share آئے گا؟ بہر حال ان تمام چیزوں کو دیکھتے ہوئے میں توقع کرتا ہوں کہ ریاستی حکومت کی جانب سے تلنگانہ کی بہتری کے لئے ہی یہ adopt کیا جارہا ہے، اور ہمارے یہ clarifications جو ہم پوچھ رہے ہیں، ہم کو بتایا جائے کہ اس کے percentages کیا ہوں گے، یعنی کیا ہمارے taxes اس میں submerge ہو جائیں گے، کتنی relief اس سے ملے گی اور یہ taxes جانے کے بعد تلنگانہ کو مرکزی حکومت سے کتنا percentage آئے گا اور کتنے funds آئیں گے؟ اس کے ساتھ ہی میں توقع کرتا ہوں کہ حکومت تلنگانہ اور کڈیم سری ہری صاحب ان clarifications کے جوابات دیں گے، اور ہم اپنی جماعت کی طرف سے، ہماری پارٹی کی طرف سے حکومت تلنگانہ کا اس resolution کو adopt کرنے میں support کریں گے۔ شکریہ۔

శ్రీ యన్. రామచంద్రరావు (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, ముందుగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే మన హౌస్ ర్యాటిఫికేషన్ కోసం బిల్లును ప్రవేశపెట్టిన గౌరవ ఉప ముఖ్య మంత్రి శ్రీ కడియం శ్రీహరి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను. భారతదేశం అతిపెద్ద దేశం. స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల తర్వాత ఈ దేశంలో అనేకమైన ఆర్థిక సంస్కరణలు రావలసిన అవసరం ఉంది. మాజీ ప్రధానమంత్రి శ్రీ పి.వి.నర్సింహరావు గారు first liberalization policy తీసుకొచ్చిన తర్వాత, మళ్లీ రెండో సారి ఈ ఆర్థిక వ్యవస్థలో పెద్ద ఎత్తున మార్పులు తీసుకురావలసిన అవసరాన్ని గుర్తించి జిఎస్టీ బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంలో .. పార్లమెంటులో అన్ని రాజకీయ పార్టీల వారు తమ మద్దతు తెలియజేయడం జరిగింది. దీని వల్ల భారతదేశ ఆర్థిక రంగంలో ఒక కొత్త అధ్యాయం మొదలవుతుందని భావిస్తున్నాం.

ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికమాంద్యం ఉన్నా దాన్ని భారత దేశం సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. మన ఆర్థిక వ్యవస్థ ఇంకా ముందుకు పోవాలంటే మన పన్నుల విధానంలో మార్పులు తీసుకురావాలనే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి రావడం జరిగింది. ఇది దాదాపు పదహారేళ్ల స్వప్నమనే విషయాన్ని గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. 2000 సంవత్సరంలో అటల్ బిహారీ వాజ్‌పేయ్ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు వెస్ట్ బెంగాల్‌కి చెందిన ఫైనాన్స్ మినిష్టర్ అసిందాస్ గుప్తా గారి నేతృత్వంలో జిఎస్టీకి సంబంధించి ఒక టాస్క్‌ఫోర్స్‌ను నియమించడం జరిగింది. 2000 సంవత్సరం నుండి ఈ జిఎస్టీ బిల్లు ఎప్పుడు వస్తుందా అని అన్ని రాజకీయ పార్టీలు కూడా ఎదురు చూడడం జరిగింది. 2010లో చిదంబరం గారు ఈ బిల్లును పార్లమెంటులో తప్పకుండా తీసుకొస్తామని చెప్పడం జరిగింది. కానీ అనేక కారణాలు, అనుమానాల వల్ల కొన్ని రాష్ట్రాలు దాన్ని ఒప్పుకోకపోవడం జరిగింది. దాని తర్వాత మొన్న పార్లమెంటులో అరుణ్ జైట్లీ గారు ప్రవేశపెట్టిన బిల్లులో ఇంతకు ముందు ఆయా రాష్ట్రాలు వ్యక్తం చేసిన అనుమానాలు, కారణాలను కూడా పరిగణనలోకి తీసుకొన్నారు. ఇంతకు ముందు గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా రాష్ట్రాలకు ఏదైతే పన్ను లోటు ఏర్పడుతుందో దాన్ని ఐదు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వమే భర్తీ చేస్తుందని చెప్పారు. The revenue losses of the States will be met by the Central Government for the next five years అని చెప్పడం జరిగింది. ఈ జిఎస్టీ మూలంగా మన ఆర్థిక రంగంలో ట్రాన్స్‌పరెన్సీ, ట్రాన్స్‌ఫార్మేషన్‌లతోబాటు ఒక కొత్త మలుపును మనమందరమూ చూస్తామని భావిస్తున్నాం. ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి వస్తువులను రవాణా చేయాలంటే ఎంట్రీ ట్యాక్స్, ఆక్ట్రాయ్ ట్యాక్స్, ఎక్సైజ్ ట్యాక్స్ లాంటివి చెల్లించవలసి వచ్చేది. రాష్ట్ర స్థాయిలో పెట్రోలియం ఉత్పత్తుల మీద వేసే ట్యాక్సులు, ఎక్సైజ్, కస్టమ్స్ వంటి రెండు, మూడు తప్ప మిగతా అన్నింటి మీద సింగిల్ ట్యాక్స్ సిస్టం పెట్టారు. ఒక రాష్ట్రం నుంచి ఇంకొక రాష్ట్రానికి వస్తువులు రవాణా అయినప్పుడు .. ఒన్ కంట్రీ – ఒన్ ట్యాక్స్ అనే ప్రిన్సిపుల్‌తో, జిఎస్టీ ద్వారా తప్పకుండా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మార్పు వస్తుందని అందరమూ భావిస్తున్నాం.

అనేక మంది పన్నులు ఎగ్గొడుతున్నారు. పన్నులు కట్టకుండా రెవెన్యూ లాస్ చేస్తున్నారు. ఈ బిల్లు మూలంగా అది తగ్గే అవకాశాలున్నాయి. అదే విధంగా జిడిపి గ్రోత్ రేటు పెరిగే అవకాశం ఉంది. ఇప్పుడు గ్రోత్ రేటు 7.4శాతం ఉంది, ఈ జిఎస్టీని అమలు చేస్తే ఒకటి, రెండు శాతం గ్రోత్ రేటు పెరిగే అవకాశం ఉంది. ఇది 8.4శాతం వరకు వస్తుంది.

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టియస్–ఐపాస్ వంటి వాటికి ఈ జిఎస్టీ బిల్లు ద్వారా ప్రోత్సాహం పెరుగుతుంది. జిఎస్టీ బిల్లు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి లాభం చేకూరుతుంది. కొన్ని రంగాలకు సంబంధించి అనుమానాలున్నప్పటికీ ఐటి మరియు సర్వీసు సెక్టారులో అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నాం. పన్నులు ఎగ్గొట్టడం ఉండదు. బ్లాక్ మార్కెటింగ్ తగ్గుతుంది. ఇది తగ్గితే రెవెన్యూ పెరుగుతుంది కాబట్టి రాష్ట్రంలో ఎక్కువ సంక్షేమ పథకాలు చేపట్టవచ్చు. కేంద్ర స్థాయిలో జిఎస్టీ కౌన్సిల్ ఉంటుంది. ఏవైనా అనుమానాలు, అభ్యంతరాలుంటే వాటిని కౌన్సిల్ ద్వారా ఏవిధంగా పరిష్కరించాలనే ప్రొవిజను ఈబిల్లులో ఉంది. కాబట్టి ఏరాష్ట్రానికి, ఏ రాజకీయ పార్టీకి కూడా అనుమానాలు ఉండనవసరం లేదు. దీని వల్ల దేశ వ్యాప్తంగా యూనిఫార్మ్ మార్కెట్ ఏర్పడుతుంది. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ఇటు అస్సాం నుంచి అహ్మదాబాద్ వరకు ఒకే మార్కెట్ ఉంటుంది.

గుజరాతు, తమిళనాడు వంటి కొన్ని మ్యాన్యుఫ్యాక్చరింగ్ స్టేట్స్ ఉన్నాయి. ఈబిల్లు మూలంగా మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లున్న మాలాంటి రాష్ట్రాలకు రెవెన్యూ లాస్ ఉంటుంది, కేవలం గూడ్స్ అండ్ సర్వీసెస్, కన్జమ్షన్ ఉండే రాష్ట్రాలు లబ్ధి పొందుతారనే అనుమానాలు వారికి ఉన్నాయి. వాటిని నివృత్తి చేసే ప్రయత్నం మొన్న రాజ్యసభలో చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో భారతదేశ ఆర్థిక వ్యవస్థ తప్పకుండా వెలుగులీనుతుంది. ఈబిల్లుకి సంబంధించి అందరూ సపోర్టు చేస్తున్నారు, ఇంకా ఏవైనా అనుమానాలు, లోటుపాట్లుంటే రానున్న రోజుల్లో వాటిని సరిజేసుకోవచ్చు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఈబిల్లును ప్రవేశపెట్టినపుడు గుజరాతు రాష్ట్రానికి కొన్ని అనుమానాలుండేవి. ఆ అభ్యంతరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత బిల్లులో మార్పులు తీసుకొచ్చారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ కూడా దానికి మద్దతు తెలిపింది. ఇది అమలులోకి వస్తే ధరలు తగ్గుతాయి, మనకు ఇన్‌కమ్ పెరుగుతుంది. రెవెన్యూ లీకేజెస్ ఉండవు. పన్నుల ఎగవేత ఉండదు. ఇంత మంచి బిల్లును తెచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనికి సపోర్టు చేస్తోంది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా పార్లమెంటులో సపోర్టు చేశారు కాబట్టి వారికి ఈసందర్భంగా నా తరఫున, నాపార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 122వ రాజ్యాంగ సవరణకి సంబంధించిన ర్యాటిఫికేషన్‌కి నా మద్దతు తెలుపుతూ, ఈ బిల్లు రాబోయే రోజుల్లో చట్టంగా మారి భారతదేశ ఆర్థిక రంగంలో ease of doing business కి తోడ్పడుతుందని, రకరకాల ఆర్థిక సంస్కరణలు జరిగి ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్టుమెంట్స్ మన దేశంలోకి రావడం, మన దేశంలో నిరుద్యోగసమస్య పరిష్కారం కావడం...ఇవన్నీ జరుగుతాయని ఆశిస్తూ, మరొకసారి వారి పార్టీకి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి: అధ్యక్షా, ముందుగా జిఎస్టీ తీర్మానంపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. జిఎస్టీ బిల్లు అనగానే గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ విషయంలో రాష్ట్రాలకు అనేకమైన అనుమానాలుండేవి. ఇంతకు ముందు గత ప్రభుత్వంలో దీన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నించినా, వారు విజయం సాధించలేకపోయారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత గత రెండు సంవత్సరాలుగా వాళ్లు ఏకాభిప్రాయ సాధన కోసం ప్రయత్నం చేశారు. భారతదేశంలో ఈమధ్య కాలంలో అనేక ఇబ్బందులున్నా పార్లమెంటు ఉభయ సభలలో దీని మీద చర్చ జరిగి, ఆయా అనుమానాలను నివృత్తి చేసి ఏకాభిప్రాయం సాధించడం అదృష్టంగా భావించాలి. ఇప్పటి వరకు దీని మీద కొన్ని రాష్ట్రాలకు అనుమానాలున్నాయి. ఇప్పటి వరకు రకరకాల ట్యాక్సులు ఉన్నాయి, కేంద్ర ప్రభుత్వం పన్నులు వేస్తోంది, రాష్ట్ర ప్రభుత్వమూ వేస్తోంది. కేంద్ర ప్రభుత్వంలో సర్వీసెస్ ట్యాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎక్సైజ్ డ్యూటీ ఆన్ మెడిసినల్ అండ్ టాయిలెట్ ప్రిపరేషన్స్, అడిషనల్ కస్టమ్స్ డ్యూటీ, స్పెషల్ అడిషనల్ డ్యూటీ ఆఫ్ కస్టమ్స్, సర్టెన్ సర్‌ఛార్జెస్ అండ్ సెస్... ఈరకమైన ట్యాక్సులను కేంద్ర ప్రభుత్వం అనేక వస్తువుల మీద, సర్వీసెస్ మీద వేస్తోంది. ఇవి గాకుండా 29 రాష్ట్రాలు వారి వారి రాష్ట్రాలలో రకరకాల ట్యాక్సులు

వేస్తున్నాయి. మనం వ్యాట్, ఎంటర్‌టెయిన్‌మెంట్ ట్యాక్స్, సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ విధిస్తున్నాం. సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ విషయంలో సెంటర్ విధించే ట్యాక్సుని స్టేట్ గవర్నమెంట్స్ వసూలు చేస్తాయి. Luxuries tax, tax on lottery and gambling, entry tax విధిస్తున్నారు. ఒక రాష్ట్రంలో తయారయ్యే వస్తువు ఇంకొక రాష్ట్రంలోకి పోయినపుడు ఎంట్రీ ట్యాక్సు వసూలు చేస్తున్నారు. రకరకాల ట్యాక్సుల వల్ల ఇబ్బందులున్నాయి. ఒకవైపు సెంట్రల్ ట్యాక్స్, రెండో వైపు స్టేట్ ట్యాక్స్ వేస్తున్నారు. వస్తువు తయారయ్యేటపుడు ఉత్పత్తి ట్యాక్స్, సర్వీసు ట్యాక్స్ రెండూ వేస్తున్నారు. ఇక్కడ ఈ రాష్ట్రం ట్యాక్స్ వేస్తోంది, ఇక్కడి నుంచి ఆ వస్తువు వేరే రాష్ట్రానికి వెళ్లినపుడు అక్కడ ఎంట్రీ ట్యాక్స్ వేస్తున్నారు. అంటే ఒకటే వస్తువుకి రకరకాల ట్యాక్సులు వేయడం మూలంగా అటు ఉత్పత్తిదారులకు, ఇటు వినియోగదారులకు ఇరువురికీ ఈరోజు భారంగా ఉంది.

భారతదేశమే గాకుండా ప్రపంచ వ్యాప్తంగా 160 దేశాల వాళ్లు ఒకే పన్ను విధానం ఉండాలని కోరుతున్నారు. అందులో భారతదేశం కూడా One Nation - One Tax ని తీసుకొస్తోంది. గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్‌ని ప్రవేశపెట్టడం వల్ల 17 రకాల ట్యాక్సులు రద్దయిపోయి ఒకే ట్యాక్స్ పద్ధతి వస్తోంది. నేషనల్ జిఎస్టీ, స్టేట్ జిఎస్టీ – రెండూ వస్తున్నాయి. ఇందులో పెట్రోలియం, లిక్కర్ ఉత్పత్తులకు మినహాయింపు ఇవ్వడం జరిగింది. ఇందులో చాలా అనుమానాలున్నాయి, వాటిని నివృత్తి చేయడానికి జిఎస్టీ కౌన్సిల్ ఏర్పాటు చేశారు. సెంట్రల్ ఫైనాన్స్ మినిస్టర్ మరియు 29రాష్ట్రాలకు చెందిన ఫైనాన్స్ మినిస్టర్స్ ఈ కౌన్సిల్‌లో ఉండి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. కౌన్సిల్‌లో ఎవరైనా అభ్యంతరాలు లేవనెత్తితే, ఓటింగులో మూడింట నాలుగో వంతు మెజారిటీ వచ్చినట్లయితే దాన్ని కన్సిడరేషన్‌లోకి తీసుకుంటారు. చిన్న రాష్ట్రమైనా, పెద్ద రాష్ట్రమైనా ప్రతి రాష్ట్రానికి ఒక ఓటు ఉంటుంది. వెయిటేజీ విషయానికి వస్తే – 1/3 వంతు కేంద్ర ప్రభుత్వానికి, 2/3 వంతు రాష్ట్రప్రభుత్వాలకు ఉంది. రాష్ట్రాలలో నిరసనలు, ఇబ్బందులుంటే ఇది తప్ప కుండా అడ్రస్ చేస్తుందనే నమ్మకంతో అన్ని పార్టీలు/ ప్రభుత్వాలు ఏకాభిప్రాయానికి రావడం జరిగింది. ఇప్పటికీ కొంత మందికి అనుమానాలున్నాయి. దీని వల్ల మా రాష్ట్రం నష్టపోతుంది, మేమెందుకు ఇందులో ఉండాలని అంటున్నారు. ఆవిధంగా నష్టపోయే పరిస్థితులుంటే .. ఐదు సంవత్సరాల వరకు సెంట్రల్ గవర్నమెంటే ఆ రెవెన్యూ లాస్‌ని భర్తీ చేసేలా ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది. ఇంతకు ముందు ఎక్స్ ట్యాక్స్ వస్తుండేది, మేము జిఎస్టీ పరిధిలోకి రావడం వల్ల రాష్ట్రానికి వచ్చే ఆ ట్యాక్స్ తగ్గుతోంది, ఏమి చేయాలని అడిగినపుడు, కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. లాభం జరిగితే ఫర్వాలేదు, మీకు నష్టం జరిగితే ఐదు సంవత్సరాల వరకు కేంద్రమే ఆ నష్టాన్ని పూరించేలా ఈ బిల్లులో ప్రొవిజను పెట్టామని స్పష్టం చేయడం జరిగింది.

ముఖ్యంగా మన రాష్ట్రవిషయానికి వస్తే – మన రాష్ట్రంలో సర్వీసు ట్యాక్స్ స్టేట్ ట్యాక్స్‌గా ఉంది. సర్వీసు సెక్టారులో 35శాతం గ్రోత్ ఉంది. జిఎస్టీ వల్ల మన రాష్ట్రానికి ఎక్కువ లాభం జరుగుతుందనే విశ్వాసంతో ఉన్నాం. నష్టం జరిగితే అడ్రస్ చేయడానికి జిఎస్టీ కౌన్సిల్‌కి రెప్రజెంట్ చేసుకోవచ్చు, ఐదు సంవత్సరాల వరకు రెవెన్యూ లాస్‌ని పూరించాలని కోరవచ్చు. దేశంలో సర్వీసు సెక్టారులో అత్యధికంగా తెలంగాణ రాష్ట్రంలోనే గ్రోత్ ఉంది కాబట్టి ఖచ్చితంగా దీని వల్ల లాభం జరుగుతుందనే విశ్వాసంతో ఉన్నాం.

పార్లమెంటు ఉభయ సభలలో 122వ రాజ్యాంగ సవరణను ఆమోదించడం జరిగింది. ఒకే దేశం – ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం జరిగింది. ఒక రకంగా దీన్ని destination tax అంటున్నాం. ఉత్పత్తి ఎక్కడైనా కావచ్చు, కానీ ఆ వస్తువుని ఉపయోగించినప్పుడు మాత్రమే ట్యాక్స్ కట్టాలి. ఇంతకు ముందు అలా లేదు, దాన్ని ఉపయోగించినా, ఉపయోగించకపోయినా తయారీ సమయంలోనే ట్యాక్స్ వేయడం జరిగేది. ఇప్పుడు అలా గాకుండా ఒక వస్తువుని ఉపయోగించినప్పుడు, ఒక సర్వీసును పొందినప్పుడు మాత్రమే ట్యాక్స్ వేయడం జరుగుతుంది. కాబట్టి వస్తువు తయారు చేసిన వాళ్లకి, అదే విధంగా ఉపయోగించిన వాళ్లకి దీని వల్ల లాభం జరుగుతుంది. అందుకే ఇది destination taxగా పిలవబడుతోంది. దీని వల్ల ట్యాక్స్ బేస్ కూడా

పెరుగుతుంది. ట్యాక్సులు ఎక్కువయ్యేసరికి వాటిని ఎలా ఎగ్గొట్టాలనే ప్రయత్నాలు జరిగేవి. ఇప్పుడు అలా గాకుండా ఒకే ట్యాక్స్ ఉంది కాబట్టి నువ్వు ఖచ్చితంగా కట్టాలని చెప్పవచ్చు. ఐ.టి.ని ఉపయోగించుకొని పన్ను ఎగవేత లేకుండా చేసి, ఖచ్చితంగా పన్నులు కట్టే విధంగా చర్యలు తీసుకుంటే ట్యాక్స్ బేస్ పెరుగుతుందనే ఆశాభావంతో ఉన్నారు. కాబట్టి ఇది ఖచ్చితంగా మన దేశానికి, మన రాష్ట్రానికి, ఉత్పత్తి దారులకు, ఉత్పత్తిని పొందేవారికి ఈ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ ఉపయోగపడుతుందనే విశ్వాసంతో ఉన్నారు.

డబుల్ ట్యాక్స్ లేకుండా భారతదేశంలో తయారైన వస్తువుకి అన్ని రాష్ట్రాలలో ఒకే విధమైన మార్కెట్ ధర ఉండాలి. అమెరికాలో ఏరాష్ట్రానికి వెళ్లినా, ఏ మాల్‌కి పోయినా ఆ వస్తువుకి ఒకే రేటు ఉంటుంది. మన రాష్ట్రంలోనే గాకుండా ఏ రాష్ట్రంలోనైనా వస్తువుకి ఒకే ధర ఉండేలా ఈ జిఎస్టీ ఉపయోగపడుతుంది. రెండు – ఉత్పత్తి పెరుగుతుంది. ఈ ఉత్పత్తి ద్వారా ఇంటర్నేషనల్ మార్కెట్లో ఈజీగా బిజినెస్ చేసు కోవడానికి ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకి తెలంగాణ రాష్ట్ర సమితి సపోర్టు చేస్తున్నది. ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు దీనికి ఆమోదం తెలిపాయి. ఇంకొక ఎనిమిది రాష్ట్రాలు కూడా తమ ఆమోదం తెలియజేశాయి. 50 శాతం రాష్ట్రాలు దీనికి ఆమోదం తెలిపితే బాగుంటుందని కోరుతూ కేంద్ర ప్రభుత్వం రాసి పంపిన విషయాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించి నందుకు టిఆర్‌యస్ పార్టీ తరఫున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇది మన ప్రజలకి, మన బిజినెస్‌కి, మన అభివృద్ధికి అంతర్జాతీయంగా ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో, మన రాష్ట్రానికి ఇది ఎక్కువగా ఉపయోగపడుతుందనే విశ్వాసంతో పూర్తిగా సమర్థిస్తున్నాం, ధన్యవాదాలు.

శ్రీ పూల రవీందర్(ఉపాధ్యాయ నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, బిల్లు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. డెప్యూటీ చీఫ్ మినిస్టర్ శ్రీ కడియం శ్రీహరి గారు ప్రవేశపెట్టిన జిఎస్టీ బిల్లును పూర్తిగా స్వాగతిస్తూ మా సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నాం. ట్యాక్సులకు సంబంధించి ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి విధానాలే ఇంకా కొనసాగుతు న్నాయి. దీంట్లో 40శాతం ట్యాక్సులు వసూలైతే, 60 శాతం ట్యాక్సులు పన్ను ఎగవేతదారుల చేతుల్లో ఉన్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం 122వ రాజ్యాంగ సవరణ ప్రకారంగా జిఎస్టీ బిల్లును పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెడితే ప్రతిపక్షాలన్నీ కూడా తమ మద్దతు తెలియజేయడం జరిగింది.

జిఎస్టీకి సంబంధించి ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరి ఇష్టానుసారంగా వారు విధివిధానాలు ఏర్పరచుకోవడం జరిగింది. భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో ఒక అభివృద్ధి చెందుతున్న దేశం. దాన్ని దృష్టిలో పెట్టుకొని దేశ వ్యాప్తంగా ఒకే పన్ను విధానం ఉండాలని జిఎస్టీని ప్రవేశ పెట్టడం జరిగింది. ఉదాహరణకి ఒక వస్తువు తయారు కావడానికి రా మెటీరియల్ కొన్నప్పుడు ట్యాక్స్ పడుతోంది, మళ్లీ ఆ వస్తువు అమ్మినపుడూ ట్యాక్సు పడుతోంది. వస్తువు ఉత్పత్తి అయిన తర్వాత సర్వీసు ట్యాక్సని, ఎంట్రీ ట్యాక్సని ఈవిధంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వేరు వేరుగా పన్నులు విధించడం సరైన విధానం కాదని, ఒక మంచి ఆలోచన చేసి వస్తూత్పత్తి అయినపుడు గాకుండా ఆ వస్తువును ఉపయోగించేటప్పుడు పన్ను కట్టే విధానం తీసుకురావడం జరిగింది. అదే విధంగా ఈ ట్యాక్సుల విషయంలో పన్నుల సరళీకరణ విధానం తీసుకురావాలి. మనం ఎంత పన్ను వేస్తున్నామనే దానికంటె ఎంత పన్ను వసూలు అవుతోంది, ఎన్ని వేల కోట్ల ట్యాక్స్ ఎగవేయబడు తోందన్నది చాలా ఇంపార్టెంట్ అధ్యక్షా!

**11.40 ఉ.** ఆ వైపు ఆలోచన చేసి ఈ పన్నులకు సంబంధించి చట్టాలలో సవరణలు చేసి సరళీకరించి ఏవిధంగానైతే ఉద్యోగస్తులు వంద శాతం పన్నులు కడుతున్నారో, అదే పద్ధతిలో వ్యాపారస్తులు ఎక్కడా కూడా పన్నులు ఎగవేయకుండా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఒకే పన్ను విధానం

ద్వారా అటు దేశం, ఇటు రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టిగా ఉండడం కొరకు ప్రవేశ పెట్టిన ఈ విధానాన్ని పూర్తిగా స్వాగతిస్తూ, ఇంకా మిగిలిన పన్నులను కూడా సరళీకరించి అత్యధికంగా పన్నులు చెల్లించే పద్ధతులను ముందుకు తీసుకువెళ్లే వైపు ఆలోచన చేస్తున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంగా వాకౌట్ చేసిన గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తిరిగి తమ, తమ స్థానాలకు చేరుకున్నారు.)

శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్ : ముందుగా మీరు నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ఈ జీఎస్టీకి సంబంధించి 122వ రాజ్యాంగ సవరణపై ప్రవేశపెట్టిన ఈ బిల్లుకి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. ఎందుకంటే ఈ బిల్లును మొదటగా 2006-07లో యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి విషయం అందరికీ తెలిసిందే. తరువాత పార్లమెంటులో, సెలెక్ట్ కమిటీలో చర్చించిన పిదప చివరికి ఆగస్టు, 2016లో బిల్లు ఆమోదింపబడిన విషయం మనందరికీ తెలిసిందే. అందులో కొన్ని సందేహాలున్నాయి. ఆ సందేహాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మా పార్టీ తరఫున గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడతారు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : రాజ్యాంగంలో 122 వ అమెండ్‌మెంట్ క్రింద జీఎస్టీ బిల్లు పార్లమెంటులో చట్టమై రాష్ట్రాల ratificationలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉభయ సభల్లో ఈ జీఎస్టీ బిల్లు ratification కొరకు సభ ముందు ఉంచిన నేపథ్యంలో ఇప్పుడే మా ఎల్‌పి గారు చెప్పినట్లు in principle మేము దానికి మద్దతు తెలుపుతున్నాము.

సహజంగా రాజ్యాంగ వ్యవస్థలో ఎప్పటికప్పుడు మార్పులకు స్కోప్ ఉంటుంది. వాస్తవంగా సామాన్య మానవుడు కోరుకునేది ఏమిటంటే మొట్టమొదటగా అతి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కలుగుతున్న ప్రయోజనం ఏమిటనేది దృష్టిలో పెట్టుకొని దాదాపు మూడు, నాలుగు వేల కోట్ల రూపాయల లాభం జరుగుతుందనే నేపథ్యంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టినటువంటిది ఈ బిల్లు. బిల్లు ఆమోదంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని విషయాలు రికార్డు చేసుకొని తీసుకోవలసిన జాగ్రత్తల విషయంలో కూడా మూడు, నాలుగు అంశాలను తెలియజేస్తాను.

ప్రస్తుతం ఉన్నటువంటి GST Revenue Neutral Rate(RNR)లో 18 శాతానికి మించకుండా తీసుకునే ప్రయత్నాలు పూర్తిగా ఉండాలి. దానికి రాష్ట్రాల అభ్యంతరాలు, ప్రజల, వర్తకుల, వినియోగదారుల అభ్యంతరాలన్నింటినీ కూడా ఎప్పటికప్పుడు చర్చించేందుకు అవకాశం ఉండాలి జీఎస్టీ కౌన్సిల్‌లో. అందుకొరకు మన రాష్ట్రప్రభుత్వం తరఫున ఉన్నటువంటి ప్రాధాన్యత ఏమిటి? అసలు ఆ జీఎస్టీ కౌన్సిల్ యొక్క ఫ్రేమ్ వర్క్ ఎవరితో ఉంటుంది. మనం ఎప్పుడైనా ఇలాంటి ప్రయత్నం చేసినా, ఏ ప్రభుత్వం చేసినా, మన గొంతు ఏ రకంగా వినిపించాలనే కోణంలో రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

భారతదేశంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఐటిలో బ్రహ్మాండంగా బూమ్ ఉన్నటువంటి తరుణంలో జీఎస్టీ బిల్లు వలన ఐటికి సంబంధించి కొన్ని సందేహాలున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో ఒక కాన్ఫరెన్స్ జరిగింది. అందులో National Association of Software and Services Companies(NASCOM) President Sri R. Chandra Shekar గారు ఒక మాట చెప్పారు. Complex Building and invoicing requirements due to the supply and valuation provisions of the GST Bill could complicate taxation for the IT Companies and make life difficult for the service sector in general and IT Industry in particular ఇది ఉన్నటువంటి సందేహం. ఆ విషయంలో మనమీద వెంటనే పడుతున్న ఇబ్బందులు ఏమిటంటే, ఇంతకుముందు యూనిఫాం ట్యాక్సేషన్

రూపంలో ఒకదగ్గరే చేసుకుంటున్నప్పుడు దేశవ్యాప్తంగా 37 Jurisdictionsలో, PAN India పేరుతో you have to seek the registration అన్నారు. రిజిస్ట్రేషన్‌ని ఇన్నిచోట్ల, ఇన్ని ఏరియాలో చేసుకునే పరిస్థితిని ఇందులో పెట్టారు. ఇందులో 111 పాయింట్స్ ఉన్నాయి. అంటే కంపెనీల ప్రకారం 111 points of taxation అని అంటారు. దీనివలన ఇబ్బందులు ఏమిటి? ఈ supplying services on a PAN India basis will have to seek registration in 37 jurisdictions. ఇందులో ఐటి పరిశ్రమల వారు చాలా సందేహాలు వ్యక్తపరుస్తున్నారు.

అధ్యక్షా, ఈ జీఎస్టీ బిల్లుకి తమిళనాడు ప్రభుత్వం వారు అభ్యంతరం వ్యక్తపరిచారు. మన గౌరవ ప్రధాన మంత్రి గారు గుజరాత్ రాష్ట్రముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్రంలో అభ్యంతరం వ్యక్తపరిచారు. ఏ ప్రభుత్వాలు ఈ బిల్లుని తీసుకువచ్చినప్పటికీ ద్రవ్యోల్బణానికి లీడ్ చేయకూడదు. ఒకవేళ ఈ Revenue Neutral Rate (RNR) 18 శాతానికి మించి గనుక పెరిగితే ఖచ్చితంగా it will lead to inflation. ముందుగా ద్రవ్యోల్బణానికి గురయ్యేది సామాన్య మానవుడే. కాబట్టి, ఎప్పుడైనా Dispute Resolution Mechanism arise అయినప్పుడు రాష్ట్రప్రభుత్వం ఈ బిల్లుని పాస్ చేస్తూ కూడా Congress Party is officially registering its concern over Dispute Resolution Mechanism. ఇది Anti people measuresకి దారితీయకుండా, ద్రవ్యోల్బణం పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను. వస్తు సేవా పన్నులో ఒకే ట్యాక్సేషన్, యూనిఫార్మ్ ఉండాలన్న నేపథ్యంలో బ్రాడ్‌గా తీసుకున్నా ఆన్‌లైన్ రిటేయిలర్స్ మీద కూడా ఎఫెక్ట్ ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు వారి అధికారుల నుండి సమాచారాన్ని తీసుకుంటే తెలుస్తుంది. రిటర్న్ గూడ్స్ తీసుకుంటే ఈ ట్యాక్స్ యాభై శాతం పోయేటువంటి పరిస్థితి ఉంది. 30 శాతమంటే కొద్దిగా బేర్ చేయవచ్చు. కానీ, 50 శాతం దాటే పరిస్థితి ఉంది. దానిని toll tax on sellers రెండుసార్లు కట్టుకునే పరిస్థితి వస్తుంది. దానిమీద ప్రభుత్వం ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటుందనేది కూడా ఆలోచించాలి. ఏదైనా ప్రోడక్ట్ కేరళలో తయారు చేయబడి వయా తమిళనాడు, తెలంగాణ చేరుకోవాలంటే ఎన్నిచోట్ల వారు చూపించాలి, ఎంత ట్యాక్స్ వారు చెల్లించాలి? అందులో కూడా కొన్ని సందేహాలు ఉన్నటువంటి మాట వాస్తవం.

అందుగురించి ఇది కూడా Dispute Resolution Mechanismలో చేర్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపించాక కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఈ observations వచ్చాయని చెబితే బాగుంటుంది. యాభై వేల రూపాయల కంటే ఎక్కువైనటువంటి సరుకుల రవాణాలో ప్రమాదముందనే విషయాన్ని తెలియజేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. కాబట్టి, దయచేసి Dispute Resolution Mechanism and GST Councilలలో చాలా పకడ్బందీగా ఎప్పటికప్పుడు మార్పులు చేసేందుకు స్కోప్ పెట్టుకొని రేట్లు పెరగకుండా, ప్రజలమీద ద్రవ్యోల్బణ భారం పడకుండా ఉభయ కుశలోపరిగా ఉండేటట్లుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేస్తున్నాను.

కానీ, మొత్తంమీద జీఎస్టీ బిల్లు ఆమోదం పొందేలోపు తెలంగాణ రాష్ట్రానికి ఇంత లాభం, ఇంత నష్టం జరుగుతుందనేది ప్రభుత్వం తెలియజేయాలి. ఒకవైపు నష్టపోతున్నామనే ఊహాగానాలు వచ్చాయి. కానీ, మొత్తంగా రాష్ట్రానికి మూడు, నాలుగు వేల కోట్ల రూపాయల లాభం పొందుతున్నామనేది వచ్చింది. అందులో ఏది కరెక్ట్ అనేది ప్రభుత్వం తెలియజేయాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

ఏదేమైనా సామాన్యుడికి మేలు జరగాలి. ఎందుకంటే, ఎవరైనా అన్ని పన్నులు కట్టి ఇంటికి పోయినప్పటికీ ఇక పన్నులు వేయమనే అంశం ఎక్కడా లేదు. విశ్లేషకుడు ఒక పాయింట్ వ్రాశారు. అదేమిటంటే, “సామాన్యుడు పన్నులన్ని కట్టి ఇంటికి జీతం తెచ్చుకున్నాక, ఇంకెన్నిసార్లు పన్నులు కట్టాలో జీఎస్టీ స్పష్టం చేయలేదు. కేంద్రానికి, రాష్ట్రానికి దండిగా డబ్బులు వస్తాయని వాటిని దేశ అవసరాలకు ఉపయోగించుకుంటారని చెబుతారే గానీ ఎంతెంత, ఎప్పుడెప్పుడు దండుకుంటారో జీఎస్టీలో లేదు. సామాన్యుడికి భారం తగ్గే విషయంలో తులనాత్మకంగా

చెప్పలేదు. రాష్ట్రాలు నష్టపోతాయనే భావించారు గానీ, ఏ రాష్ట్రం ఎంత నష్టపోతుందనేది తెలియజేయలేదని" ఒక విశ్లేషణ వచ్చింది. అది ఒక విశ్లేషకుడు వ్రాసినా, ఎవరు వ్రాసినా సమాజ శ్రేయస్సు కొరకే కాబట్టి, మా పార్టీలో వ్యక్తపరచిన అంశాలు, ప్రజలు వ్యక్తపరచిన అంశాలు, విశ్లేషకులు వ్యక్తపరచిన అంశాలు సభ ముందు ఉంచుతూ, అనుభవం ఉన్నటువంటి గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు నిర్మాణాత్మకంగా ఈ సూచనలు తీసుకొని సామాన్యుడిని ఏ రకంగా ఈ రాష్ట్రప్రభుత్వం కాపాడుతుంది, ద్రవ్యోల్బణం ఏర్పడకుండా ఏ రకంగా జాగ్రత్తలు తీసుకుంటుంది, జీఎస్టీ కౌన్సిల్‌లో మన పాత్ర ఏమిటనే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలియజేస్తున్నాను. కాబట్టి నేను చెప్పినటువంటి అన్ని అంశాలను పాజిటీవ్‌గా పరిగణనలోకి తీసుకుంటారని ఈ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ తరఫున technicalగా in principle మద్దతు తెలుపుతూ, నేను వ్యక్తపరచిన అభిప్రాయాలను ప్రభుత్వం రికార్డు చేస్తూ, మినిట్స్ రూపంలో పెట్టి ఆ apprehensions పై రాష్ట్రప్రజల తరఫున జాగ్రత్తలు తీసుకుంటారని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, మీరు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, జీఎస్టీ బిల్లుపైన గౌరవ సభ్యులు సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, ఎన్. రామచంద్రరావు, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, పూల రవీందర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి గార్లు వారి అమూల్యమైన సూచనలు ఇవ్వడం జరిగింది. దాంతోపాటు వారందరు కూడా ఈ జీఎస్టీ బిల్లుకి in principleగా వారి మద్దతు తెలిపినందుకు నేను ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

సింపుల్‌గా చెప్పాలంటే, to simplify the tax structure in the Country ఈ బిల్లుని ప్రవేశపెట్టడం చేయడం జరిగింది. గౌరవ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు వివరంగా చెప్పడం జరిగింది. సెంట్రల్ ట్యాక్స్, స్టేట్ ట్యాక్స్, వస్తువులపైన, సేవలపైన నానా రకాలుగా పన్నులు వేస్తున్న సంగతి మనందరికీ తెలుసు. ఒక రకంగా కాంప్లికేటెడ్‌గా, కాంప్లెక్స్‌గా ఉన్నదని, దానిని సరళీకృతం చేయాలనే ఉద్దేశ్యంతో ఆనాడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, ఈనాడున్న ఎన్డీఏ ప్రభుత్వం కావచ్చు across the Country uniform tax structure ఉండాలనే ఒక మంచి ఆలోచనతో ఈ బిల్లుని ఇప్పుడున్న ఎన్డీఏ ప్రభుత్వం తీసుకురావడం జరిగింది.

ప్రధానంగా గౌరవ సభ్యులు శ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ pertinent points raise చేయడం జరిగింది. ఈ జీఎస్టీ బిల్లుని తీసుకురావడం ద్వారా మన రాష్ట్ర పన్నులకు సంబంధించి, మన పరిధిలో ఉన్నటువంటి ఏ, ఏ పన్నులు జీఎస్టీ పరిధిలోకి వెళుతున్నాయి, దానివలన మన రెవెన్యూ రాబడి ఏ రకంగా దెబ్బతింటుందని వారు ఒక ప్రశ్న అడిగారు. మన రాష్ట్రపన్నులకి సంబంధించి State VAT, Sales Tax, Central Sales Tax, Purchase Tax, Entertainment Tax, Luxury Tax, Entry Tax, Taxes on Betting and Gambling, Surcharges and Cess వంటి పన్నులున్నాయి. నేను చదివిన పన్నులన్నీ కూడా రేపు జీఎస్టీ పరిధిలోకి రాబోతున్నాయి. కానీ, మనకు మినహాయింపు ఏమి దొరికిందని అంటే, ప్రస్తుతానికి వారు ప్రపోజ్ చేసిన జీఎస్టీ బిల్లులో Petroleum and Petroleum Productsని outside the GSTగా పెట్టారు. బహుశా రేపు వాటిని include చేస్తారా, లేదా తెలియదు గానీ for the time being Petroleum and Petroleum Products అన్నీ కూడా జీఎస్టీ బిల్లు పరిధి నుండి బయట పెట్టారు. అదేవిధంగా లిక్కర్‌ని కూడా జీఎస్టీ బిల్లు పరిధి నుండి బయట పెట్టారు. లిక్కర్ విషయంలో అన్ని రాష్ట్రాలు కూడా వ్యతిరేకించాయి. This is the main source of income for all States. కాబట్టి, జీఎస్టీ బిల్లు పరిధిలోకి తీసుకురావద్దని వ్యక్తపరచగా లిక్కర్‌ని కూడా జీఎస్టీలోకి తీసుకోలేదు.

ప్రధానంగా State own resources నుండి మనకు వచ్చే పన్నుల నుండి ఈరోజు వరకు ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం ప్రకారం 2015-16వ సంవత్సరానికి సంబంధించిన రెవెన్యూ దాదాపు రూ.31,117.86 కోట్లు

అంచనా వేయడం జరిగింది. దాంట్లో డైరెక్ట్ ట్యాక్స్‌గా ఉదాహరణకు ప్రొఫెషనల్ ట్యాక్స్‌ని తీసుకుంటే దాదాపు రూ.386కోట్లు వస్తుంది. దానిని గనుక తీసేస్తే, total revenue realized from indirect taxes ఎంత అంటే రూ.30,731.47కోట్లు. ఇందులో నేను చెప్పినట్లుగా లిక్కర్, పెట్రోలియం మరియు పెట్రోలియం ప్రోడక్ట్స్ పన్నులని జీఎస్టీ పరిధి నుండి బయట పెట్టారు. కాబట్టి, పెట్రోలియం మరియు పెట్రోలియం ప్రోడక్ట్స్ మీద వచ్చే ట్యాక్స్ దాదాపుగా రూ.6,485కోట్లు. అదేవిధంగా లిక్కర్ నుండి వచ్చే ట్యాక్స్ తీసుకుంటే రూ.8,168కోట్లు. అంటే దాదాపుగా రూ.14,654.43కోట్లు ఇంకా మన పరిధిలోనే ఉన్నాయి. ఇక మిగిలిన రూ.30,731.47కోట్ల నుండి రూ.14,654.43కోట్లు తీసేస్తే, రూ.16,077/-కోట్లు మన రాష్ట్రానికి రావలసిన ఆదాయం జీఎస్టీ పరిధిలోకి వెళుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

**12.00 మ.** పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ఆర్.యన్. ఆర్ (రెవెన్యూ న్యూట్రల్ రేట్) గురించి ఒక ప్రశ్న అడగడం జరిగింది. ఆర్.యన్.ఆర్. ఇప్పుడు మనం డిసైడ్ చేయలేము. జి.ఎస్.టి. కౌన్సిల్ ఆర్‌యన్‌ఆర్‌ను డిసైడ్ చేస్తుంది.కాబట్టి ఆర్.యన్.ఆర్. గురించి ఇప్పుడు 18 శాతం ఉంటుందా, లేదా అంతకంటే ఎక్కువ ఉంటుందా, తక్కువ ఉంటుందా అంటే ఇప్పుడు చెప్పేటటువంటి పరిస్థితుల్లో మనం లేము. కాకపోతే తప్పకుండా రాష్ట్రాలకు లాభం జరుగుతుందా, నష్టం జరుగుతుందా అనే సమస్య వచ్చినప్పుడు, చాలా రాష్ట్రాలు ఈ అభ్యంతరాలను లేవనెత్తినప్పుడు మా స్టేట్ రెవెన్యూస్ తగ్గినట్లయితే, మా ట్యాక్సెస్ రేషియో తగ్గినట్లయితే మా ఆదాయం తగ్గిపోతుంది, మేము అవస్థలు పడతామని అన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లులోనే సెక్షన్ 19 ప్రకారం ఒక క్లాజ్‌ను కూడా ప్రవేశపెట్టడం జరిగింది.

ఒకవేళ ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ జి.ఎస్.టి. బిల్లును ప్రవేశపెట్టడం వలన వాళ్ల రెవెన్యూ గనుక తగ్గినట్లయితే, వచ్చే ఐదు సంవత్సరాలలో ఆ డెఫిసిట్ రెవెన్యూను భర్తీ చేస్తామని చెప్పి, రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇదమిద్ధంగా ఈ జి.ఎస్.టి. బిల్లు వల్ల తెలంగాణకు లాభం జరుగుతుందా, నష్టం జరుగుతుందా అని తేల్చి చెప్పడం ఈ దశలో చాలా కష్టం. దయచేసి సభ్యులందరూ కూడా అర్థం చేసుకోవాలి. ఎందుకంటే ఈ బిల్లుకు ఉభయ సభలైన లోక్‌సభ, రాజ్యసభ ఆమోదం తెలిపాయి. ఈ బిల్లుకు 50 శాతం కంటే మించి రాష్ట్రాలు ఆమోదం తెలిపినప్పుడు యాక్టు అవుతుంది. ఆ యాక్టు ద్వారా జి.ఎస్.టి. కౌన్సిల్ ఏర్పాటు చేయడానికి వీలవుతుంది. జి.ఎస్.టి. కౌన్సిల్ మాత్రమే ఆర్.యన్.ఆర్‌ను డిసైడ్ చేయడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రాలకు ఏమైనా అభ్యంతరాలుంటే జి.ఎస్.టి. కౌన్సిల్‌కు ముందుగానే వారు చెప్పుకోవాల్సి ఉంటుంది.

జి.ఎస్.టి. కౌన్సిల్ ఫ్రేమ్ వర్క్ ఎట్లా ఉంటుందనే దాని గురించి పొంగులేటి సుధాకర్‌రెడ్డి గారు ఒక మాట అన్నారు. జి.ఎస్.టి. కౌన్సిల్‌కు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రిగారు ఛైర్మన్‌గా ఉంటారు. అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ఆర్థిక శాఖ మంత్రులు దాంట్లో సభ్యులుగా ఉంటారు. మన రాష్ట్రాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉన్నప్పుడు, మనకు నష్టం జరుగుతున్న పరిస్థితులు ఏర్పడినప్పుడు మనం దానిని జి.ఎస్.టి. కౌన్సిల్‌లో ప్రజంట్ చేసుకోవాల్సిన అవసరముంటుంది. మన అభ్యర్థనలు వారికి విన్నవించాల్సిన అవసరముంటుంది. అలాగే రాష్ట్రాలకు వచ్చే అధికారాలకంటే కూడా ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు లాభసాటిగా ఉండాలన్నదే ప్రధాన ఉద్దేశ్యం. అటు ఉత్పత్తి చేసే వాళ్ళు, ఇటు దానిని వినియోగించుకునే వాళ్లు ఇద్దరూ కూడా ఈ కాంప్లెక్స్ ట్యాక్స్ స్ట్రక్చర్ వలన నష్టపోతున్నారు.

అలాగే అనేక రకాలైన వివాదాలు వస్తున్నాయి. కాబట్టి ఒకసారి జి.ఎస్.టి. బిల్లు పాసై యాక్టు అయిన తరువాత everything comes within the purview of the Government of India. మనం అక్కడ ఏమి చేయడానికి అవకాశం ఉండదు. కాబట్టే అక్కడ ఒక ప్రాధాన్యత ఇచ్చారంటే ఈ జి.ఎస్.టి. కౌన్సిల్ పెట్టడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఏ రాష్ట్రానికి ఎటువంటి ఇబ్బందులున్నా, మినహాయింపులు కావాలన్నా జి.ఎస్.టి. కౌన్సిల్‌కు వెళ్లి అక్కడ

చెప్పి, మనం మినహాయింపులు తెచ్చుకోవాలి. అయితే మనకు ఇక్కడ రెండు, మూడు ప్రయోజనాలున్నాయి.

ఒకటి – చాలా విషయాలలో మనది కన్స్యూమర్ రాష్ట్రం. కన్స్యూమర్ రాష్ట్రమైనప్పుడు ఏదైతే సర్వీస్ ట్యాక్స్ కేంద్రప్రభుత్వం వసూలు చేస్తుందో, దాంట్లో మనకు కొంత శాతం ఇస్తారు. ఆ రకంగా మనం లబ్ధి పొందబోతున్నాం. రెండవది – ఫుడ్‌గ్రెయిన్స్ మీద ఉన్న ట్యాక్స్‌ను కూడా తొలగించే ప్రయత్నం జి.ఎస్.టి. చేస్తున్నది. దానివలన కన్స్యూమర్‌కు కొంత ప్రయోజనం కలిగే అవకాశముంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రధానంగా సర్వీస్ ట్యాక్స్ ద్వారా మన రాష్ట్రంలో దాదాపు రూ.8,000 కోట్లు వసూలవుతుందని ఒక ప్రాథమిక అంచనా. That is being retained by the Government of India. కానీ ఈసారి దాంట్లో మనకు 50 శాతం షేర్ వస్తుంది. అంటే కేంద్రప్రభుత్వం వసూలు చేసే సర్వీస్ ట్యాక్స్ నుంచి మన రాష్ట్రానికి రూ.4,000 కోట్ల వరకు వచ్చే అవకాశముంటుంది.

మొత్తంగా లాభమా, నష్టమా అనేది ఒక బ్యాలెన్స్‌షీట్ రూపంలో చెప్పడానికి మాత్రం ఇప్పుడు సాధ్యం కాదు. ఒకసారి బిల్లు పాసై చట్టంగా మారిన తరువాత యాక్టులో ఏ రకమైన గైడ్‌లైన్స్ ఉంటాయి, రూల్స్ ఉంటాయి, జి.ఎస్.టి. కౌన్సిల్ దీనిని ఏ రకంగా ఫ్రేమ్ చేస్తారని చూసిన తరువాతనే ఖచ్చితంగా ఇది లాభమా, నష్టమా చెప్పడానికి అవకాశముంటుంది. నేను మరొకసారి చెబుతున్నాను. ఒక యూనిఫార్మ్ ట్యాక్స్ స్ట్రక్చర్‌ని తీసుకొచ్చే ప్రయత్నం మొట్టమొదటిసారిగా ఈ దేశంలో జరిగింది. ఇది ఒక మంచి ప్రయోగం. ఇటు వినియోగదారులకు గానీ, అటు ఉత్పత్తిదారులకు గానీ ఉపయోగపడే ప్రయోగం. వివాదాలు తగ్గించే ప్రయోగం. కాబట్టి దీనిని దయచేసి సభ్యులందరూ కూడా అర్థం చేసుకొని ఆమోదించవలసిందిగా మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ కంపెనీస్‌కు చెందిన వారు ఆన్ రికార్డు ఇప్పటికే చెప్పారు. దయచేసి దానిని తీసుకోమని మీ ద్వారా చెబుతున్నాను. మన ఆర్థిక శాఖ మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. మనకు ఇంకేమైనా అదనంగా లాభం చేకూరే అవకాశం ఉండాలనేదే మా ప్రయత్నం. రెవెన్యూ పెరిగినప్పుడు మన చేతుల్లో లేదని ఇంతకు ముందు మీరన్నారు. కానీ ఆర్.యస్.ఆర్. అనేది ఎప్పటికైనా ప్రమాదం. 18 శాతం పెరిగితే, మనం చేయబోయే మెకానిజం ఏమిటనేది రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా ఆలోచించవలసిన అంశం. ఇది ద్రవ్యోల్బణంతో ముడిపడి ఉన్న అంశం, it will attract higher prices. కాబట్టి దయచేసి దీనిని ఆలోచించవలసిందిగా మేము కోరుతున్నాము. నేడు ఐ.టి.పరిశ్రమ దారుణంగా దెబ్బతిన్నదని ఒక అపోహ ఉన్నది. దానిని పోగొట్టడానికి తీసుకోవలసిన చర్యలేమిటి?

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి(శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, మంత్రిగారు దీనిని ప్రవేశపెట్టి కొంత వివరణ ఇచ్చారు. ఇది చాలా కీలకమైన అంశం. ఇది దేశానికి అవసరం. దీనిని అందరూ స్వాగతించవలసిన అవసరముంది. నేను ఒక్కటే విషయాన్ని మంత్రిగారిని అడగదలచుకున్నాను. ఇది ఎంత శాతం ఉండబోతుందనేది ఎక్కడా వివరణ ఇవ్వలేదు. 22, 23 అని స్పెక్యులేషన్ వస్తోంది. ఇది చాలా ఎక్కువ అవుతుంది. అల్టిమేట్‌గా వినియోగదారుని మీదనే భారం పడుతుంది. ఉత్పత్తిదారుడు, ప్రభుత్వం ఇద్దరూ లబ్ధి పొందుతారు. వినియోగదారుడే నష్టపోతున్నాడు. కాబట్టి రాష్ట్రం తరఫున మనం దీనిపై ఏదైనా సూచన చేయగలుగుతామా? చాలా మంది ఆర్థికవేత్తలు 18 లేదా 19 శాతం అయితే బాగుంటుందని అంటున్నారు. కాబట్టి మనం దీనిని ఆమోదిస్తూ, ఈవిధంగా అయితే బాగుంటుందని ఈ సభ ద్వారా తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేయగలుగుతుందా అనేది మంత్రిగారు తెలియజేస్తే బాగుంటుంది.

శ్రీ టి. భానుప్రసాదరావు(స్థానిక సంస్థలు – కరీంనగర్) ః అధ్యక్షా, రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని పూర్తిగా మద్దతు తెలుపుతూనే ఇక్కడ ఒక చిన్న విషయం ప్రస్తావిస్తాను. జి.ఎస్.టి. బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా ఏదైతే ప్రయోజనం ఉత్పత్తిదారుడు లేదా ట్రేడర్‌కు గానీ వస్తున్నదో దానిని తప్పకుండా వినియోగదారునికి pass on చేసే విధంగా మనం రాష్ట్రప్రభుత్వం తరఫున ఏదైనా చట్టం తీసుకువచ్చే అవకాశముందా? ఉదాహరణకు, గతంలో వ్యాట్ ఇతర పన్నులు కట్టడం వల్ల ఒక వస్తువుకు 100 రూపాయలు పన్నును విధించినట్లయితే, నేడు జి.ఎస్.టి.ని ప్రవేశపెట్టడం వల్ల ఆ వస్తువు 70 రూపాయలకు తగ్గిందనుకోండి. మిగిలిన ఆ 30 రూపాయలు డీలర్‌కో లేక ఉత్పత్తిదారునికో కాకుండా వినియోగదారునికి pass on అయ్యే విధంగా చూడాలి. ఇది కన్స్యూమర్ స్టేట్ అని మీరు ఇప్పుడే చెప్పారు. కాబట్టి జి.ఎస్.టి.ని ప్రవేశపెట్టడం వల్ల ఏదయితే ప్రయోజనం వస్తుందో అది వినియోగదారునికి వచ్చే విధంగా మనం చేయవలసిన అవసరముంది. భారతదేశమంతా ఒకే చట్టం వస్తుంది. ఉదాహరణకు బస్తా సిమెంటు ధర తగ్గినట్లయితే దానిని నేరుగా వినియోగదారునికి వచ్చే విధంగా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుందనే ఉద్దేశ్యాన్ని తెలియజేస్తూ, ఈ బిల్లుకు నా పూర్తి మద్దతును తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: The question is:

"That this House ratifies the amendment to the Constitution of India falling within the purview of clauses (b) and (c) of the proviso to clause (2) of Article 368, proposed to be made by the Constitution (One Hundred and Twenty-second Amendment) Bill, 2014, as passed by the both the Houses of Parliament".

**The Resolution is adopted unanimously.**

The House is adjourned to meet again at 2.30 p.m. today.

(The House then adjourned at 12.10 p.m. to meet again at 2.30 p.m. today.)

2.40 మ.

THE HOUSE RE-ASSEMBLED AT 2:43 P.M.
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

## ANNOUNCEMENT

MR. CHAIRMAN:I am to announce to the House that I have received the following Message from the Hon'ble Speaker, Telangana Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly today, the 30th August, 2016 and signed by me for their concurrence:

1. The Telangana Taxing Statues (Providing for constitution of State Level Authority for Clarification and Advance Rulings) (Amendment) Bill, 2016 (L.A. Bill No.10 of 2016).
2. The Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016 (L.A. Bill No.11 of 2016).
3. The Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2016 (L.A. Bill No.12 of 2016).

The above Bills will be taken up today.

Now, we shall take up Supplementary Agenda.

## GOVERNMENT BILLS

**L.A. BILL NO. 10 OF 2016**

SRI T. HARISH RAO (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move that:

"That the Telangana Taxing Statues (Providing for constitution of State Level Authority for Clarification and Advance Rulings) (Amendment) Bill, 2016 (L.A. Bill No.10 of 2016) (as passed by the Telangana Legislative Assembly)" be considered.

MR. CHAIRMAN: Motion moved.

(Then the Bill was mooted for discussions.)

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, ఇది కొత్తగా పన్నులు వేయడానికి గాని, తగ్గించడానికి గాని పెడుతున్న బిల్లు కాదు. ఒక సాధారణమైన బిల్లుగా దీనిని పేర్కొనవచ్చు. 2005లో వ్యాట్ బిల్లు తెచ్చినప్పుడు, అందులో State Level Authority for Clarification of Advance Rulings అని మనం ఒక చట్టం తీసుకురావడం జరిగింది. దీని ప్రకారం ఎవరైనా కొత్త వస్తువులు మన రాష్ట్రానికి తెచ్చుకున్నప్పుడు దానికి ఎంత పన్ను కట్టాలి, దానికి అనుసరించాల్సిన విధానం ఏమిటి, రిటర్న్ దాఖలు చేసేటప్పుడు పాటించవలసిన పద్ధతులు ఏమిటి అనేటటువంటి అంశాల గురించి వివరణలను ఇవ్వడానికి మనం ఆ చట్టంలో పొందుపరచుకోవడం జరిగింది. అయితే మన రాష్ట్రంలో పన్నులను వసూలు చేయడానికి మరికొన్ని చట్టాలు కూడా అమలులో ఉన్నాయి. వాటికి ఇలాంటి అథారిటీలు లేకపోవడం వల్ల, కొన్ని న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నది. పన్ను చెల్లించేవారు కూడా కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అందుగురించి, వ్యాట్ చట్టంలో ఏ విధంగానైతే State Level Authority ఉన్నదో, దానిని మన రాష్ట్రంలో వినోదపన్ను చట్టానికి, Luxury Tax, Horse Racing and Betting Tax, Entry Tax, Rural Development and for Professional Tax వంటి ఆరు రకాల పన్నుల కొరకు అలాంటి వెసులుబాటు కల్పించడం కోసం ఈ బిల్లు ఉద్దేశించబడింది. అందువల్ల గౌరవ సభ్యులందరినీ నేను కోరేది ఏమిటంటే ఇందులో కొత్తగా పన్నులు వేయడం వంటిది ఏమీ ఉండదు. వ్యాట్ పరిధిలోకి రాకుండా ఉన్నటువంటి ఇతర చట్టాలకు కూడా దీనిని విస్తరింపచేయడం ద్వారా, ప్రజలకు, పన్ను చెల్లింపుదారులకు, ఇటు ప్రభుత్వానికి కూడా ప్రయోజనం చేకూరే ఒక మెరుగైనటువంటి విధానాన్ని తీసుకురావడం కొరకు ఉద్దేశించబడినది కాబట్టి ఈ బిల్లును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పినది బాగానే ఉంది. జి.ఎస్.టి బిల్లుకు ఆమోదం ఎటూ లభించింది. కొత్తగా ఆరు రంగాలలో ఈ పన్నుని విస్తరింపచేస్తున్నట్లు తెలిపారు. కొత్తగా పన్ను వేసేది లేదని మంత్రిగారు చెప్పారు. జి.ఎస్.టి. బిల్లు ఆమోదం పొంది, చట్టంగా తయారయ్యే సందర్భంలో ఇది అవసరమా అని నేను గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: సుధాకర్ రెడ్డిగారు మంచి పాయింట్ అడిగారు. బహుశా లాయర్ అనుకుంటా. ఈ రోజు జరిగింది కేవలం చట్ట సవరణ మాత్రమే. చట్టానికి రూపకల్పన జరిగి, అది అమలులోకి రావడానికి కొంత సమయం పడుతుంది. అంతవరకు వెసులుబాటు కల్పించడానికి ఈ ప్రయత్నం.

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Taxing Statues (Providing for constitution of State Level Authority for Clarification and Advance Rulings) (Amendment) Bill, 2016 (L.A. Bill No.10 of 2016) (as passed by the Telangana Legislative Assembly)" be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**Clauses 2 to 8, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 8, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.10 of 2016.

(PAUSE)

The motion is carried and the Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the L.A.Bill No.10 of 2016.

SRI T. HARISH RAO, MINISTER FOR LEGISLATIVE AFFAIRS (ON BEHALF OF THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move that:

"That the Telangana Taxing Statues (Providing for constitution of State Level Authority for Clarification and Advance Rulings) (Amendment) Bill, 2016 (L.A. Bill No.10 of 2016)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Taxing Statues (Providing for constitution of State Level Authority for Clarification and Advance Rulings)

(Amendment) Bill, 2016 (L.A. Bill No.10 of 2016)" be passed.

(PAUSE)

The motion is carried and the Bill is passed.

**L.A. BILL NO. 11 OF 2016**

SRI NAINI NARSIMHA REDDY, MINISTER FOR HOME: Chairman Sir, I beg to move that:

"That the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016 (L.A. Bill No.11 of 2016) (as passed by the Telangana Legislative Assembly)" be considered.

MR. CHAIRMAN: Motion moved.

(Then the Bill was mooted for discussions.)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లు ముఖ్యోద్దేశ్యం సైబరాబాద్ కమీషనరేట్‌ను రెండు, అంతకంటే ఎక్కువగా పోలీస్ కమీషనరేట్లుగా విభజించడంతో పాటు, హైదరాబాద్ నగరానికి చుట్టుపక్కల ఉన్న కొన్ని ప్రాంతాలను కలుపుతూ, పరిపాలన సౌలభ్యం కొరకు చేసే చట్ట సవరణ మాత్రమే ఇది. హైదరాబాద్ నగరానికి గ్రామీణ ప్రాంతాలనుండి ఎక్కువ మంది ప్రజలు బ్రతుకుతెరువు కొరకు వస్తున్నారు. అందువల్ల ఇక్కడ జనాభా సంఖ్య పెరగడంతో పాటు, క్రైమ్ రేటు కూడా పెరుగుతున్నది. అంతేకాక నగరంలో నేరాలకు పాల్పడి, చుట్టుపక్కల ఉండే గ్రామాలలో నేరస్తులు ఆశ్రయం పొందుతున్నారు. వారిని అదుపు చేయడంలో కొన్ని చట్టపరమైన ఇబ్బందులు పోలీసులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌ను విభజించడం జరిగింది. నేరాల రేటు గురించి చెప్పుకోవాలంటే 2004లో 14,445 కేసులు ఉండగా, 2015లో ఆ సంఖ్య 30,897 కేసులు నమోదయ్యాయి. జనాభా విషయానికి వచ్చినట్లయితే 2004లో 26 లక్షలు ఉంటే, 2016లో ఆ సంఖ్య 68 లక్షలకు చేరుకుంది. పోలీస్ స్టేషన్ల గురించి చెప్పాలంటే 2004లో 36 శాంతి,భద్రతల పోలీస్ స్టేషన్లు ఉంటే, 2 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు, ఒక మహిళా పోలీస్ స్టేషన్ ఉన్నాయి. 2016లో 44 శాంతిభద్రతల పోలీస్ స్టేషన్లు, 12 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు, 5 క్రైమ్ స్టేషన్లు, 2 మహిళా పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఈ విధంగా జనాభా పెరుగుతూ రావడంతో, 2004లో ఏర్పాటైన సైబరాబాద్ పోలీస్ కమీషనరేటు ఆ తరువాత కాలంలో ఐటి, ఫార్మా వంటి గ్రోత్ కారిడార్స్ వలన సైబరాబాద్ ప్రాంతం బాగా అభివృద్ధి చెందడం జరిగింది. ఈ కారిడార్‌లనేవి కేవలం సిటీకే పరిమితం కాకుండా, చుట్టుపక్కల జిల్లాలైన రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్ నగర్ మరియు మెదక్ వరకు విస్తరించింది. అందువల్ల ఈ ప్రాంతాలలో పట్టణీకరణ చాలా వేగవంతంగా జరగడం వలన శాంతిభద్రతల నిర్వహణ మరియు క్రైం నియంత్రణ కొరకు, మహిళా భద్రత, సేఫ్ సిటీ, భౌగోళిక పరిస్థితులు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని సైబరాబాద్ కమీషనరేట్‌ను విభజించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌ను రెండుగా పునర్వ్యవస్థీకరిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. నగరానికి చుట్టుపక్కల ఉన్న కొన్ని జిల్లాలలో ఉన్న కొన్ని పోలీస్ స్టేషన్ల పరిధులను సైబరాబాద్ పరిధిలోకి చేర్చడం జరిగింది. అయితే సైబరాబాద్ తూర్పు కమీషనరేట్‌ను రాచకొండ కమీషనరేట్‌గా నామకరణం చేయడం జరిగిందని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు – నల్గొండ) : అధ్యక్షా, గౌరవ హోంశాఖ మంత్రిగారిని మీ ద్వారా కోరేది ఏమిటంటే సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌ను రెండుగా విభజించడం బాగానే ఉందిగాని, యాదాద్రి జిల్లా, నల్గొండ జిల్లా నుండి కొన్ని మండలాలను తీసుకువచ్చి సైబరాబాద్‌లో కలిపారు. ముఖ్యంగా భువనగిరి దగ్గర ఉన్న వలిగొండ మండలాన్ని తీసుకువచ్చి సైబరాబాద్‌లో చేర్చారు. ప్రజలు చాలా ఇబ్బంది పడతారు. ప్రజాభిప్రాయాన్ని గమనించకుండా ఈ పని చేశారు. అలాగే చౌటుప్పల్ మండలం కూడా సైబరాబాద్ ఈస్ట్ అంటున్నారు. చౌటుప్పల్ మండలం ఉండేది మునుగోడు అసెంబ్లీ డివిజన్‌లో, జిల్లానేమో యాదాద్రికి చెందుతుంది, రెవెన్యూ డివిజన్ భువనగిరికి వస్తుంది. పోలీస్ వ్యవహారాలేమో సైబరాబాద్ పరిధిలోకి వస్తాయి. ఇది ప్రాక్టికల్‌గా అనేక ఇబ్బందులతో కూడి ఉంటుంది. వలిగొండ మండలం అంటే హైదరాబాద్‌కి చాలా దూరం. కనీసం యాదాద్రి జిల్లాకైనా దగ్గరగా ఉంటుంది. వలిగొండ మండలం అంటే మోత్కూర్

బార్డర్. అంటే సిటీకి వంద కిలోమీటర్లు. దాన్ని సైబరాబాద్ ఈస్ట్ అంటే ఏ విధంగా విభజన చేశారు. శాస్త్రీయ పద్ధతిలో, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని చేశారా? ఇప్పటికే జిల్లాల విభజన పట్ల గందరగోళం ఉందంటే, ఈ సైబరాబాద్ కమీషనరేట్ పేరుతో మరింత కన్ఫ్యూజన్‌కి గురిచేస్తున్నారు. నల్గొండ ప్రజలు దీనిని వ్యతిరేకిస్తున్నారు. రోడ్ల మీదికెక్కుతున్నారు. ఈ విషయంలో కనీసం మాలాంటి ప్రజాప్రతినిధుల అభిప్రాయాన్ని ముందుగా తీసుకోలేదు. దూరప్రాంతంలో ఉన్న ప్రజలకు ఏ విధంగా పోలీస్ సేవలను అందించాలనుకుంటున్నారు? యాదాద్రి జిల్లా కేంద్రం కాబోతున్నది. భువనగిరి చుట్టుపక్కల ప్రాంతాలను కూడా సైబరాబాద్ కమీషనరేట్‌లో కలుపుతున్నారు. ఈ విషయాన్ని మరొకసారి పరిశీలించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ మధ్య నయీం ఎన్‌కౌంటర్ జరిగింది. అతని డైరీలో ఉన్న వ్యక్తుల పేర్లు చెప్పమని అడుగుతున్నాము. ఎందుకని అతనితో పరిచయమున్న వ్యక్తుల పేర్లు బయటపెట్టడం లేదు?

మిస్టర్ చైర్మన్: దయచేసి బిల్లు గురించి మాట్లాడండి.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, రాజగోపాల్‌రెడ్డిగారు కొత్త సభ్యుడేమీ కాదు. వారు పార్లమెంట్ సభ్యుడిగా ఐదు సంవత్సరాల అనుభవం గలవారు. వారు తెలియక మాట్లాడుతున్నారని నేను అనుకోవడం లేదు. బిల్లు గురించి చర్చ జరుగుతున్నప్పుడు వేరే అంశంలోకి వెళ్లి మాట్లాడటం కరెక్టు కాదు. వారు ప్రస్తావించిన అంశం గురించి చెప్పాలంటే గత ప్రభుత్వాలు పెంచి, పోషించినటువంటి నేరస్తుడిని ఈ రోజు మా ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయం వల్ల రాష్ట్రప్రజలంతా సంతోషంగా ఉన్నారు. రాజగోపాల్‌రెడ్డిగారు ఆ విషయం గురించి ఇంకా మాట్లాడాలనుకుంటే వచ్చే సమావేశాలలో మాట్లాడవచ్చు. అందుకు తప్పకుండా ప్రభుత్వం సమాధానం చెబుతుంది. మీరు అడిగిన ప్రతి సమాచారం కూడా ఇస్తాము. ఆ సంఘటనకు కారకులు ఎవరు, పెంచి పోషించింది ఎవరు, అన్ని వివరాలు చెబుతాము. కాకపోతే ఇప్పుడు చర్చ బిల్లు వరకే పరిమితం కావాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

**3.00 మ.** శ్రీ నాయిని నర్సింహారెడ్డి: ఈ బిల్లు మీద మాట్లాడకుండా ఎక్కడెక్కడికో పోవడం ఏమిటి? జనమంతా హర్షిస్తున్నారు, తెలంగాణ మొత్తం హర్షిస్తోంది. మరి మీ ఇద్దరి అన్నదమ్ములకు ఎందుకో కష్టమవుతోంది. ఎన్‌కౌంటర్ జరిగితే ఏమైందో, ఏమైందో అని ఇంత బాధ పడుతున్నారు. గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా ఉంది మీ వ్యవహారం. ఇదంతా ఎందుకండీ, ఈ బిల్లు మీద మాట్లాడండి.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: అధ్యక్షా, ఈబిల్లులో భువనగిరి సబ్జెక్టు వచ్చింది కాబట్టి మా సభ్యులు మాట్లాడుతున్నారు. సైబరాబాదు కమిషనరేట్(ఈస్ట్)లో వలిగొండ మండలం, భువనగిరి చుట్టుప్రక్కల మొత్తం వంద గ్రామాలను కలపడం మూలంగా ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడతారనే విషయాన్ని ప్రస్తావించారు. ఆయన ఎంపీగా పని చేశారు, ఇప్పుడు ఎమ్మెల్సీగా ఉన్నారు కాబట్టి వారి ప్రాంత ప్రజల ఇబ్బందులు చెప్పారు. ఆ ఏరియాకి సంబంధించిన వ్యక్తి కాబట్టి నయీం ఎన్‌కౌంటర్ గురించి ఆ సందర్భంలో చెప్పి ఉండవచ్చు. మీరు సభాధ్యక్షులుగా ఉన్నారు కాబట్టి మీరు ఏ డైరెక్షన్ ఇస్తే దాన్ని మేము ఫాలో అవుతాం. మంత్రి హరీష్‌రావు గారు మాట్లాడుతూ ... మా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశాలను అందరూ హర్షిస్తున్నారని చెప్పారు. అంటే ఎన్‌కౌంటర్ చేయమని ముఖ్యమంత్రిగారు చెప్పారా? అందరూ హర్షిస్తున్నారు, వాస్తవమే. కానీ ...

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి నిష్పక్షపాత పరిపాలనను ప్రజలు హర్షిస్తున్నారు. ఈ ప్రభుత్వం నిర్వహిస్తున్న చక్కటి లా అండ్ ఆర్డర్‌ను, చేస్తున్న పరిపాలన తీరును ప్రజలు హర్షిస్తున్నారు.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: మీరు రికార్డు స్ట్రెయిట్ చేయండి. ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయానికి ప్రజలందరూ హర్షిస్తున్నారంటే ముఖ్యమంత్రిగారు వెళ్లి ఫైరింగ్ చేశారా? లేకపోతే ఆయన ఫైరింగుకి ఆర్డర్ ఇచ్చారా? ఆయన ఎన్‌కౌంటర్ చేశారా? రికార్డు స్ట్రెయిట్ చేయండి.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: ముఖ్యమంత్రిగారి నిర్ణయమని నేను అనలేదు. జరిగిన సంఘటనకి ప్రజలందరూ హర్షిస్తున్నారని అన్నాను. ముఖ్యమంత్రిగారి నిర్ణయం అని నేను అనలేదు, మీరు అనవసరంగా కల్పిస్తున్నారు.

MR. CHAIRMAN: The question is:

"That the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016 (L.A. Bill No.11 of 2016) (as passed by the Telangana Legislative Assembly)" be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**Clauses 2 to 8, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 8, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.11 of 2016.

(PAUSE)

The motion is carried and the Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the L.A.Bill No.11 of 2016.

SRI NAINI NARSIMHA REDDY, MINISTER FOR HOME: Chairman Sir, I beg to move that:

"That the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016 (L.A. Bill No.11 of 2016)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016 (L.A. Bill No.11 of 2016)" be passed.

(PAUSE)

The motion is carried and the Bill is passed.

SRI M.S. PRABHAKAR RAO: (without mike) Chairman Sir, you must give equal opportunities to all the Members to express their views and clarify the doubts. Otherwise, there is no point in passing the Bill in a routine manner. We have right to know the salient features of the Bills.

**L.A. BILL NO. 12 OF 2016**

SRI A. INDRA KARAN REDDY, MINISTER FOR HOUSING, LAW AND ENDOWMENTS: Chairman Sir, I beg to move that:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2016 (L.A. Bill No.12 of 2016) (as passed by the Telangana Legislative Assembly)" be considered.

MR. CHAIRMAN: Motion moved.

(Then the Bill was mooted for discussions.)

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణాలో 12302 దేవాలయాలున్నాయి. ఒక కోటి రూపాయల కంటె ఎక్కువ ఆదాయం వచ్చేవి, ప్రభుత్వ ఆధీనంలో ఉన్నవి 34 ఉన్నాయి. రూ.25లక్షల నుంచి రూ.1.0 కోటి వరకు ఆదాయం ఉండి, ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహింపబడేవి 25 ఉన్నాయి. రూ.2లక్షల నుంచి రూ.25లక్షల వరకు ఆదాయం ఉండి ఎండోమెంట్స్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాలు 398 ఉన్నాయి. రూ.2లక్షల లోపు ఆదాయం ఉండి డెప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాలు 129 ఉన్నాయి. 586 దేవాలయాలకు సంబంధించి ట్రస్టు సభ్యులున్నారు. దానికి సంబంధించి చాలా ప్రతిపాదనలు వచ్చాయి. దేవాలయాల ట్రస్టులలో సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉంటే అన్ని రకాలుగా భక్తులకు సహాయ, సహకారాలు అందించడానికి, దేవాలయాలను అభివృద్ధి చేయడానికి వీలవుతుందనే ఉద్దేశ్యంతో ఈ ట్రస్టు సభ్యుల సంఖ్య పెంచాలని నిర్ణయించాం. కోటి రూపాయలకు పైన ఆదాయం ఉన్న దేవాలయాల ట్రస్టులలో గతంలో 9మంది సభ్యులుండేవారు. దాన్ని ఇప్పుడు 14కి పెంచడం జరిగింది. రూ.25లక్షల నుంచి రూ.1.0 కోటి వరకు ఆదాయం ఉన్న దేవాలయాల ట్రస్టులలో గతంలో 9మంది సభ్యులుండేవారు. ఇప్పుడు ఆ సంఖ్యను 14కి పెంచడం జరిగింది. రూ.2లక్షల నుంచి రూ.25లక్షల వరకు ఆదాయం ఉండి ఎండోమెంట్స్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల ట్రస్టులలో గతంలో ఐదుగురు సభ్యులుండేవారు, ఇప్పుడు ఆ సంఖ్యను ఏడుకి పెంచడం జరిగింది. రూ.2లక్షల లోపు ఆదాయం ఉండి డెప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల ట్రస్టులకు ఐదుగురు సభ్యులను నియమించాలని కోరడం జరిగింది. ఈ విధంగా ట్రస్టుల సభ్యుల సంఖ్యను పెంచుతూ ప్రభుత్వ పరంగా

ఇప్పటికే మనం ఆర్డినెన్స్ జారీ చేశాం. దానికి సంబంధించి అసెంబ్లీలో బిల్లు పాస్ అయింది, కౌన్సిల్‌లో కూడా మీ ఆధ్వర్యంలో ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: అధ్యక్షా, హిందూ రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ ఛారిటబుల్ ట్రస్టులకు సంబంధించిన బిల్లును మంత్రిగారు ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సంబంధించి salient features చెప్పేటపుడు ఒక కోటి రూపాయల కంటె ఎక్కువ ఆదాయం వచ్చేవి, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న దేవాలయాలలో ట్రస్టు సభ్యుల సంఖ్యను 9 నుంచి 14కి పెంచడం జరిగిందన్నారు. ఈ తొమ్మిది మందికి ఏమైనా సదుపాయాలు లేదా honorarium గతంలో ఉండేదా? కమిషనర్స్‌కి శాలరీస్ ఎవరు ఇవ్వాలి? మీరు కమిషనర్స్ సంఖ్య పెంచారు. గుళ్లకి ఆదాయం లేదు, వాళ్లేమో మాకు జీతాలు ఇవ్వమని కోరుతున్నారు. కొంచెం వివరంగా చెప్పండి. ట్రస్టు సభ్యులను 9 నుంచి 14కి, 5 నుండి 7 కి పెంచడానికి ఏవైనా రాజకీయపరమైన ఉద్దేశ్యాలున్నాయా? దీని వల్ల ఆర్థిక భారం ఏమైనా ఉందా లేదా? ఈ వివరాలు చెప్పిన తర్వాత మా పార్టీ తరఫున ఆకుల లలిత గారు మాట్లాడుతారు.

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి: అధ్యక్షా, భక్తిభావం ఉన్న వాళ్లు మాత్రమే ట్రస్టు బోర్డులో సభ్యులుగా ఉంటారు. దేవాలయాలలో కళ్యాణోత్సవాలు, ప్రత్యేకమైన పూజలు నిర్వహించే సమయంలో వీరు సేవలందిస్తారు. నెలకో, రెండు నెలలకో ఒకసారి సమావేశమై దేవాలయ కార్యక్రమాల గురించి చర్చిస్తారు. వీరికి ఎటువంటి జీతభత్యాలుండవు. వీళ్లు కేవలం ఉదారంగా సేవలు అందిస్తారు. ఇందులో కమిషనర్స్ ప్రమేయం ఏమీ ఉండదు. అదనంగా కమిషనర్ల పోస్టులు ఏవీ పెంచలేదు. కేవలం ట్రస్టు బోర్డు సభ్యుల సంఖ్య మాత్రమే పెంచాం. వీళ్ల కాల పరిమితి ఒక సంవత్సరం మాత్రమే ఉంటుంది.

శ్రీమతి ఆకుల లలిత(శాసనసభ నియోజకవర్గం): దేవాలయాల సిబ్బంది మరియు పురోహితులకు 010-హెడ్ ఆఫ్ అకౌంట్ క్రింద ట్రెజరీస్ ద్వారా జీతాలు చెల్లిస్తామన్నారు. ఇంత వరకు వారికి ఆవిధంగా జీతాలు రావడం లేదు. ధూపదీప నైవేద్యాలకు కూడా కష్టంగా ఉంది.

ఛైర్మన్: అది సెపరేట్ ఇష్యూ అమ్మా !

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు(స్థానిక సంస్థలు - హైదరాబాద్): సార్, చాలా సంతోషం. ప్రభుత్వం చాలా మంచి నిర్ణయంతో ముందుకు వచ్చింది. ట్రస్టు సభ్యుల సంఖ్యను పెంచడం వల్ల లాభమే జరుగుతుంది. బిల్లుకు సంబంధించిన Statement of Objects and Reasons లో ట్రస్టు సభ్యుల సంఖ్యను 9 నుంచి 14కి ఎందుకు పెంచుతున్నారో చెప్పారు, సంతోషం. అయితే దీంట్లో ఏమైనా రిజర్వేషన్ పెట్టారా? రిజర్వేషన్స్ చాలా అవసరం. ముఖ్యంగా ఈరోజు టెంపుల్స్‌లో అంటరానితనం పాటిస్తున్నారు, ఇప్పటికీ కొన్ని సామాజిక వర్గాల వారికి దేవాలయాలలో ప్రవేశం లేదు. కాబట్టి ఈ ట్రస్టు సభ్యుల విషయంలో యస్సీ, యస్టీ, ఉమెన్ రిజర్వేషన్ పాటించే ప్రతిపాదన ఏదైనా ఉందా? రిజర్వేషన్ పెట్టడంలో నష్టం ఏమైనా ఉందా? అందరికీ సమాన అవకాశం కల్పించవలసిన అవసరం ఉంది. ట్రస్టు సభ్యులుగా ఉండే వాళ్లు చాలా గౌరవ మర్యాదలు కలవారై ఉండాలి. గుడికి వెళ్లే అలవాటు, దైవభక్తి గలవారై ఉండాలి. కానీ చాలా చోట్ల ఈ క్వాలిటీస్ లేని వాళ్లు ట్రస్టు సభ్యులుగా కొనసాగుతున్నారు. వైన్‌వ్యాపారస్తులు, గుడుంబా అమ్మేవాళ్లు, చివరికి నాస్తికులు కూడా కొన్ని చోట్ల దేవాలయ ట్రస్టు సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇటువంటివి నిరోధించడానికి బిల్లులో ఏవైనా సవరణలు తీసుకొస్తారా? చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: ట్రస్టు బోర్డులో ఒక మహిళా ప్రతినిధికి, ఒక యస్సీ లేదా యస్టీకి, అలాగే ఒక బి.సి. సభ్యునికి రిజర్వేషన్ ఉంటుంది. మంచి ప్రవర్తన, ఆలోచనా విధానం ఉన్న వారినే ట్రస్టు బోర్డు సభ్యులుగా నియమించాలని గౌరవ సభ్యులు చెప్పారు. ఎవరైనా ట్రస్టు బోర్డు సభ్యునిగా ఉంటాననే ప్రతిపాదనతో ముందుకు వస్తే, అతనికి సంబంధించిన పుట్టుపూర్వోత్తరాలపై పోలీసు వెరిఫికేషన్ చేయించి, అన్ని విధాల సరైన వ్యక్తేనని

నిర్ధారించుకున్న తర్వాతే సభ్యునిగా నియమించడం జరుగుతుంది. ఎటువంటి కేసులు లేవని పోలీసు వెరిఫికేషన్/ రికార్డులలో తేలిన తర్వాతే సభ్యునిగా నియమించాలని యాక్ట్‌లో ఉంది, అదే మేము కొనసాగిస్తున్నాం.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు: సభ్యుల సంఖ్య పెంచారు కాబట్టి రిజర్వేషన్ కూడా పెంచుతారా?

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి: ఇప్పటికైతే ఇలాగే ఉంది. భవిష్యత్తులో ఏదైనా అవసరమనిపిస్తే ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: గౌరవ సభ్యులు ప్రభాకర్ రావు గారు చెప్పిన విషయంపై ఆలోచన చేయండి. యస్సీ, యస్టీ జనాభా ఎక్కడెక్కడ అధికంగా ఉందో అక్కడ రిజర్వేషన్ పెంచండి. మంత్రి హరీష్‌రావు గారు ఇక్కడే ఉన్నారు. సభ్యుని కాల పరిమితి ఒక సంవత్సరం పెట్టడం కరెక్టు కాదు. మీరు అతనికి ఆర్డర్ ఇచ్చిన తర్వాత వచ్చి ఛార్జ్ తీసుకునే సరికి ఒక సంవత్సరం అయిపోతుంది. కనీసం మూడు సంవత్సరాలు పెట్టండి. ఆవిధంగా చేస్తే అతనికి కొంత పాలనాపరమైన అనుభవం వస్తుంది. ఒక గుడిలో ఒక పెద్ద ఉత్సవం నిర్వహించేలోపే సంవత్సరం అయిపోతుంది. కాబట్టి మరొకసారి ఆలోచించి ట్రస్టు బోర్డు సభ్యుల కాలపరిమితిని మూడు సంవత్సరాలు చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

శ్రీమతి ఆకుల లలిత : ఇది హర్షించదగ్గ విషయం. రూ.2లక్షల నుంచి రూ.25లక్షల వరకు ఆదాయం ఉండి ఎండోమెంట్స్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల ట్రస్టులలో గతంలో ఐదుగురు సభ్యులుండేవారు, ఇప్పుడు ఆ సంఖ్యను ఏడుకి పెంచడం జరిగిందని, రూ.2లక్షల లోపు ఆదాయం ఉండి డెప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల ట్రస్టులకు ఐదుగురు సభ్యులను నియమించామని చెప్పారు. అయితే మహిళలకు ఎంత శాతం కేటాయించారు? యస్సీ, యస్టీ, బిసి ల గురించి చెప్పారు కానీ మహిళా సంఖ్యను ఎంతకు పెంచారు?

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి: ప్రతి ట్రస్టు బోర్డులో ఒక మహిళా సభ్యురాలు ఉంటారమ్మా !

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లుకు అనుబంధంగా మాట్లాడుతున్నాను. భద్రాచలంలో సీతమ్మవారి మెడలోని మంగళసూత్రం మిస్ అయింది. లక్ష్మణస్వామి ఆభరణం కూడా మిస్ అయింది. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చాను గానీ ఎటువంటి చర్యలు లేవు. ఇది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉంది. ఆలయ కమిటీలో కోడ్ ఆఫ్ కండక్ట్, సెక్యూరిటీ అన్నది చాలా ముఖ్యం. కమిటీలు ఎప్పుడూ ఫంక్షనింగులో ఉండాలి. గాలిలో పని చేసే కార్యక్రమం గాకుండా ఉండాలి. దేవాలయాల పవిత్రత దెబ్బతినే కార్యక్రమాలు జరుగుతున్నాయి. భక్తుల మనోభావాలు దెబ్బతినే పరిస్థితి ఉంది. వారి దృష్టికి తీసుకొచ్చాను, ఎంక్వైరీ జరుగుతోంది. అయితే కేసు ఎందుకు బుక్ చేయలేదు? ట్రస్టు బోర్డు సభ్యుల సంఖ్యను పెంచుకోవడం కాదు. మీకు చెందిన వారికి ఎంప్లాయిమెంటు జనరేషన్ క్రియేట్ చేయడం ఓ.కె. కానీ దేవాలయాల శాంక్టిటీ కాపాడాలి. దేవాలయాల ఆస్తులను కాపాడాలన్నది నా భావన.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ(స్థానిక సంస్థలు – ఖమ్మం) : అధ్యక్షా, ఈ పాలక మండలులే గాకుండా వంశపారం పర్యంగా వచ్చే ట్రస్టీలు కొన్ని ఉన్నాయి. వాళ్లకు చెందిన వారే ఛైర్మన్‌గా ఉంటారు. వాటికి మనం కేవలం సభ్యులను మాత్రమే నియమిస్తున్నాం. ఈ వంశపారంపర్యంగా వచ్చే ట్రస్టీలకు సంబంధించి ప్రభుత్వపరంగా భక్తిభావాలున్న వారిని కో–ఛైర్మన్‌గా నియమించేలా ఈ బిల్లులో ఇన్‌క్లూడ్ చేస్తే బాగుంటుందని నా భావన.

శ్రీ సబావత్ రాములు నాయక్(నామినేటెడ్) : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, ఒక కోటి రూపాయల కంటె ఎక్కువ ఆదాయం వచ్చేవి, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న దేవాలయాలలో ట్రస్టు సభ్యుల సంఖ్యను 9 నుంచి 14 కి పెంచడం జరిగిందని చెప్పారు. మార్కెట్ కమిటీలలో ఏవిధంగానైతే రిజర్వేషన్ అమలు చేశామో అదే విధంగా దేవాలయ కమిటీలకు యస్సీ, యస్టీ అభ్యర్థులను ఛైర్మన్లుగా నియమించే ఆలోచన ఏదైనా ఉందా?

శ్రీ యస్. రామచంద్రరావు: సభ్యుల కాల పరిమితిని పెంచవలసిన అవసరం ఉంది, కనీసం రెండేళ్లుంటే బాగుంటుంది.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: కాలపరిమితి ఒక సంవత్సరం ఉండేలా చట్టం చేసుకున్నాం. మళ్లీ అది అసెంబ్లీలో, కౌన్సిల్‌లో మాడిఫై చేయబడితే తప్ప ఏమీ చేయలేం. వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ఏదైనా సవరణ/ప్రతిపాదన వస్తే తప్పకుండా పరిశీలిస్తాం.

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2016 (L.A. Bill No.12 of 2016) (as passed by the Telangana Legislative Assembly)" be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**Clause 2, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.12 of 2016.

(PAUSE)

The motion is carried and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the L.A.Bill No.12 of 2016.

SRI A. INDRA KARAN REDDY, MINISTER FOR HOUSING, LAW AND ENDOWMENTS: Chairman Sir, I beg to move that:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2016 (L.A. Bill No.12 of 2016)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2016 (L.A. Bill No.12 of 2016)" be passed.

(PAUSE)

The motion is carried and the Bill is passed.

సభ అనుమతితో, సభను నిరవధికంగా వాయిదా వేయడమైంది.

(The House then adjourned *sine die* at 3.19 P.M.)

* * *

**“Published under Rule 350 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**